సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 104 | వెల : 4 | శనివారం 29 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

## భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం

**థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు**
**తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం**
**300కు పైగా గాయపడ్డారని సమాచారం**
**కొనసాగుతున్న సహాయక చర్యలు**





**బ్యాంకాక్,మార్చి28** :మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్



**న్యూఢిల్లీ,మార్చి28** : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్ లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారు లాండ్ ఆతిధ్యం ఇస్తున్న ఆరవ బిఐఎం ఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో

### మరో మృతదేహం గుర్తింపు



**నాగర్ కర్నూల్,మార్చి28** : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

# భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా

## మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట



**న్యూఢిల్లీ,మార్చి28** : భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు- చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు.

### అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



**నల్లగొండ,మార్చి28** : అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

## సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మార్చి28** : కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్ర వారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవి ంచాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు.

## ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

### బండి కొనేప్పడే అంటగట్టే ఆలోచన




**న్యూఢిల్లీ,మార్చి28** : దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు..

### సజ్జనార్‌కు కీలక బాధ్యతలు




**హైదరాబాద్, మార్చి28** : బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

# అభివృద్ధి తెలంగాణ కాస్త..

## ఆత్మహత్యల తెలంగాణగా మారింది

**15 నెలల్లోనే రాష్ట్రం దివాలా : కేటీఆర్**



**వరంగల్,మార్చి28:** నాటి బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురక లంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తు లతో సెటిలె మ్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమా ధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడు తున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరా బాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.



### మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు**

**న్యూఢిల్లీ,మార్చి28** :కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన పరిశోధనకు గాను కుడికాల సదానందంకు శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి. సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం. సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో " సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పి.హెచ్ డి పట్టాని పొందినందుకు చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు

# వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని ముఫ్తి ఘియాస్ నిరసన గళం



కరీంనగర్, మార్చి 28 అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జమియతుల్ ఉలేమా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ నల్ల రిబ్బన్ ను చేతికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈచట్టం తేవడానికి కొత్త కుట్రలు చేస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో యావత్తు ముస్లింలందరూ, వర్గ విభేదాలను పక్కనపెట్టి, అందరూ ఏకతాటిపైకి వచ్చి చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ వైఖరిని సమిష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భవిష్యత్తులో దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

# గత ప్రభుత్వాలు జారీ చేసిన వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించాలి.





పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించి, పరిరక్షించాలని ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్ వినతి పత్రం

మిర్యాలగూడ 28 మార్చి,( న్యూస్ : 9 )నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం చిన్న మసీదులో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు స్థానిక శాసనసభ్యులు, శాసనసభ్యుల కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొనగా ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారతదేశంలో గత ప్రభుత్వాలు అమలలోకి తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టడాని వ్యతిరేకిస్తూ దానికి సంబంధించిన అంశాలను వినతి పత్రంలో వ్యక్త పరిచిన విషయాలను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ప్రస్తావించాలని దానికి సంభందించిన వినతి పత్రంను ఆయనకు అందచేయ్యాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. అలాగే సదరు వక్ఫ్ బోర్డు భూముల సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకస్తూ దేశ ముస్లిం ప్రజల తరుపున తన గళ్ళాన్ని వినిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటగా స్థానిక డిఎస్పి, పట్టణ మున్సిపల్ కమిషనర్,ముక్తి ఇమ్రాన్,బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ తోపాటుగా వివిధ ముస్లిం పెద్దలు,ముస్లింసోదరులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన



## మిర్యాలగూడ రూరల్ పోలీస్ సిబ్బంది..

మిర్యాలగూడ 28 మార్చ,( న్యూస్ : 9 )నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 28న,సాయంత్రం తక్కెళ్లపాడు గ్రామ శివారులో అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు తక్కెళ్ళపాడు గ్రామ శివారులోని మూసి వద్దకు పోలీస్ సిబ్బంది వెళ్లగా అక్కడ రెండు ట్రాక్టర్లు ఇసుకతో అక్రమంగా నింపబడి ఉండటం గుర్తించి పోలీస్ వారిని చూసి ఒక ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్ ఇంజన్ తో పాటుగా పారిపోగా మరొక వ్యక్తి ట్రాక్టర్ ను వదిలి ఇంకొక వ్యకి కూడా పారిపోయినాడని అట్టి ట్రాక్టర్ల నెంబర్ ల ఆధారంగా ట్రాక్టర్ యాజమానుల వివరాలు గుర్తించి తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన చెరుకుపల్లి రాంబాబు,గుడుగుంట్ల నరేష్ లతో పాటుగా ఆయ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు దానికి సంబంధించిన వివరాలను పత్రికా ప్రతినిధులకు మిర్యాలగూడ రూరల్ ఎస్సై తెలియజేయడం జరిగింది.

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు..?

**ఇప్పుడే నీటి కష్టాలు మొదలైతే వేసవి వరకు తాగునీటిని ఎలా సరఫరా చేస్తారు.డ్యాం నుండి కిందికి నీటిని వదులుతూ డే బై డే తాగునీటిని అందిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదలచేయాలి.ప్రజలకు తాగు నీటి కష్టాలు తేవాలని కుట్రలు చేస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదు..మీడియా సమావేశంలో బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

కరీంనగర్, మార్చి 28 లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ , కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని , ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా...? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే , డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా..? ఇదేమి కుట్ర...? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు...? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు., మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు , కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి , ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి , మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, . వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఆరోగ్య సర్వేలో క్యాన్సర్ నివారణపై అవగాహన:ఆరోగ్య విస్తరణ అధికారి రసూల్

పల్నాడు జిల్లా కారంపూడి మండలం : అంటువ్యాధులు కాని వ్యాధులు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ను గుర్తించే కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ఆరోగ్య విస్తరణ అధికారి రసూల్. పల్నాడు జిల్లా కారంపూడి మండలం గాదెవారిపల్లి పీహెచ్సి పరిధిలో, పెట్టశాన్నిగండ్ల గ్రామం లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ను పరిశీలించారు. నేషనల్ హెల్త్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు సంయుక్తంగా 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరుడికి ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ, గుండె జబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాస కోశ వ్యాధులు, రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టారు ఎన్ సి డి సిడి 3.0 సమగ్ర ఆరోగ్య సర్వేలో భాగంగా పెట్టశాన్నిగండ్ల ఆరోగ్య కార్యకర్త సునీత, పి హెచ్ ఎం విజయలక్ష్మి, హెచ్ వి సరళ, సి హెచ్ ఓ రాము ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు సల్మా , శాంతి బాయి కోటేశ్వరమ్మ లీలారాణి, వాళ్లు ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన ప్రతి





ఒక్కరికి బిపి షుగర్ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి రసూల్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవనశైలిని అవలంబిస్తూ, పోషకాహారం తీసుకుంటూ, ప్రతిరోజు వ్యాయామము చేస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వీలైనంత ఎక్కువ కాలం తల్లి పాలిస్తూ క్యాన్సర్ ను నివారించవచ్చునని పేర్కొన్నారు ధూమ పానం దరి చేరనీయకూడదని, గుట్కా, కైని, తంబాకు, పాన్ వంటివి నమలకూడదన్నారు మద్యం సేవించరాదు అన్నారు. అసురక్షత లైంగిక విధానము మరియు బహుళ లైంగిక సంబంధాలకు దూరంగా ఉంటే క్యాన్సర్ ను నివారించవచ్చు అన్నారు ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్షా అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిస్తూ ప్రమాద కారకాలనుండి దూరంగా ఉంటూ క్యాన్సర్ వ్యాధి దరిచేరకుండా నివారించుకోవడంపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.

# సమగ్ర ఆరోగ్య సర్వేలో క్యాన్సర్ నివారణపై అవగాహన: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-అంటువ్యాధులు కాని వ్యాధులు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ను గుర్తించే కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ పల్నాడు జిల్లా కోసూరు మండలం అనంతవరం లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ను పరిశీలించారు. నేషనల్ హెల్త్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు సంయుక్తంగా 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరుడికి ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ, గుండె జబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాస కోశ వ్యాధులు, రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టారు ఎన్ సి డి సిడి 3.0 సమగ్ర ఆరోగ్య సర్వేలో భాగంగా అనంతవరం ఆరోగ్య కార్యకర్త పద్మావతి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు బ్రహ్మేశ్వరి, శ్యామల,



భారతి వాళ్లు ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బిపి షుగర్ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవనశైలిని అవలంబిస్తూ, పోషకాహారం తీసుకుంటూ, ప్రతిరోజు వ్యాయామము చేస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వీలైనంత ఎక్కువ కాలం తల్లి పాలిస్తూ క్యాన్సర్ ను నివారించవచ్చునని పేర్కొన్నారు. ధూమ పానం దరి చేరనీయకూడదని, గుట్కా, కైని, తంబాకు, పాన్ వంటివి నమలకూడదన్నారు మద్యం సేవించరాదు అన్నారు. అసురక్షత లైంగిక విధానము మరియు బహుళ లైంగిక సంబంధాలకు దూరంగా ఉంటే క్యాన్సర్ ను నివారించవచ్చు అన్నారు. ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్షా అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిస్తూ ప్రమాద కారకాలనుండి దూరంగా ఉంటూ క్యాన్సర్ వ్యాధి దరిచేరకుండా నివారించుకోవడంపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.

# గిరిజన యువతకి న్యాయం చేయాలని కలెక్టరేట్ ఎదుట మహిళల నిరసన

ఖమ్మం : ప్రేమ , పెళ్లి , పేరుతో మాయమాటలు లిచెబుతూ శారీరకంగా వాడుకొని , వివాహానికి తిరస్కరించి , మోసానికి పాల్పడిన నిఖిల్ తో పాటు అతని తల్లిదండ్రులు , సోదరీ ఆమె భర్తను వెంటనే అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీరమాత సావిత్రిబాయి పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రకటించారు. అనంతరం కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ( రెవెన్యూ ) కు బాధితురాలి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి , జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ ,కార్యదర్శి స్పందన మాట్లాడుతూ సత్తుపల్లి లో మైనా గిరిజన బాలికను నిఖిల్ అనే యువకుడు ప్రలోభాపర్చి , శారీరకంగా లొంగ తీసుకున్న విషయం ను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అతని తండ్రి భూక్య శంకర్ లాల్ భార్య సుజాతల దృష్టికి తీసుకెళ్లగా వారు ఎంగేజ్మెంట్ చేశారని , ఆ తర్వాత రకరకాల కారణాలు చెబుతూ కాలయాపన చేసి , చివరికి



వివాహానికి నిరాకరించారని తెలిపారు. నిందితులు , పోలీసులు కుమ్మక్కై, కేసు తీవ్రతను తగ్గించే విధంగా ఎఫ్.ఐ.ర్ ను రూపొందించారని ఆరోపించారు. దీని వెనుక సత్తుపల్లి ఎమ్మెల్యే భర్త హస్తముందని అందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. అనేక కేసులు రాజకీయ నాయకుల జోక్యం ,పోలీసుల కుమ్మక్కు కారణంగా నీరు కారీ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక ఎస్సీ ఎస్టీ కేసులలో న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, బాధితులకు న్యాయం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల పువ్వాడ ఉదయ నగర్ లో సంగ పంగా అలియాస్ పందుల లక్ష్మి ను అక్కడ మాజీ సర్పంచ్ సోదరుడు నరసింహారావు చేసిన మోసంపై కూడా ఫిర్యాదు చేశామని , ఆ కేసు లో కూడా ఇప్పటివరకు బాధితురాలు లక్ష్మికి న్యాయం జరగలేదని విమర్శించారు. ఖమ్మంలోని మహిళా కళాశాల లో ఒక ఉద్యోగిని పట్ల అక్కడ ఉద్యోగి చేసిన దారుణంపై సైతం ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. వీటన్నిటిపై తమ సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అధికార ప్రతినిధి త్రివేణి , జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మి , ప్రమీల, ఝాన్సీ, లలిత ,శ్రీదేవి, సంధ్య, సుభద్ర, లక్ష్మీబాయి, నాగేంద్ర ,విజయలక్ష్మి, రమణి, జ్యోతి, సుజాత, శ్వేత, సృజన, కవిత పాల్గొన్నారు.

# తిరువూరు లోమధిర సీనియర్ కళాకరులకుఘన సన్మానం






మధిర మండలం తిరువూరు : రంగ స్థల దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో మధిర కు చెందినలి సీనియర్ కళాకారులు అయినపుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ గడ్డం సుబ్బారావు గార్లను ఘనంగా సన్మానించిన తిరువూరు కళాకారు లుకళా రంగంలో చేసిన సేవలకుగుర్తుగా సన్మానం శ్రీ సీతారావాంజనేయ కళాపరిషత్తు స్థాపించి గడ్డం సుబ్బారావు గారు ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక నాటక పోటీలు ఏర్పాటు చేయడం తిరు వూరు కళాకారులు కొనియాడా రుకృష్ణ ప్రసా ద్ , సుబ్బారావు గార్లను శాలువ లు తో కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి మెమొంటో లతోఘన సన్మానం చేశారు


# యువ వికాసం పథకము గడువు పెంచాలి

నేలకొండపల్లి :- యువ వికాసం పథకం ఏప్రిల్ 5 న చివరి తేదీ గడువు పెట్టినా రు. వందలాది మంది యువకులు దరఖా స్తులు చేసుకొనుటకు వస్తున్నారు. ఈ పథకానికి సర్టిఫికెట్లు అవసరమవుతున్నాయి. కానీ తహసిల్దార్ ఆఫీస్ లో సర్వర్లు పనిచేయక సర్టిఫికెట్లు ఆలస్యం అవుతుంది సర్వర్లు పని చే యక సర్టిఫికెట్లు అందక యువకులు ఇబ్బం దులు గురవుతున్నారు. కావున ప్రభుత్వం ఆలో చించి ఈ పథకం కోసం గడువు పెంచాలని కోరుతున్నాము రెవెన్యూ అధికారుల నుండి సర్టిఫికెట్లు తొందరగా అందజేసే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గారు సర్టిఫికెట్లు తొందరగా వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య



# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్ధాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు




సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷-ఱంచుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్ఛీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్ధాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం, తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.



## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

● వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

**న్యూఢిల్లీ,మార్చి28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది.థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యా భివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు.


## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

● వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు

**న్యూఢిల్లీ,మార్చి28:**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతో నూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.



## న్యాయవ్యవస్థకు తీరని కళంకాలు



న్యాయవ్యవస్థ లోని న్యాయమూర్తులంటే ధర్మరక్షకులు అన్న నమ్మకం ప్రజలకు ఉంటుంది. అయితే కొందరి న్యాయమూర్తుల తీరు వివాదాస్పదం కావడం న్యాయవ్యవస్థకే తీరని అప్రతిష్టలను తెచ్చిపెడుతుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో కరెన్సీ నోట్ల కట్టలు కాలి ఉన్నాయని వార్తలు రావడం పెద్ద దుమారం రేపుతోంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో కూడా ఈ వీడియో ఉండడం గమనార్హం. ఇదంతా అబద్ధమని, కొందరు పన్నిన కుట్ర అని సంబంధిత న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ సంజాయిషీ ఇస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రిన వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరగ్గా కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి 21 వ తేదీ వరకు మీడియా బయటపెట్టే వరకు అధికారికంగా ఎందుకు వెల్లడించలేదో అర్థం కావడం లేదు. పోలీస్ విభాగం, అగ్నిమాపక అధికార యంత్రాంగం దీనిపై ఏం మాట్లాడడం లేదు.అసలు కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి చెప్పకుండా మరేదో కథనాలు వెల్లడిస్తున్నారు. ప్రాథమికంగా విచారణ చేపట్టిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా మాత్రం జడ్జి ఇంటి ఆవరణలో సగం కాలిన నోట్లు, ఇతర శిథిలాలను తర్వాత రోజు తొలగిస్తున్న దృశ్యాలను ఆధారాలతో సహా చీఫ్ జస్టిస్ డికె ఉపాధ్యాయకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు మొదట చెప్పింది. తరువాత విధులకు దూరంగా ఆయన ఉంటారని పేర్కొంది. ఆ తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని ప్రకటించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ దీనికి అభ్యంతరం లేవదీస్తోంది. జస్టిస్‌వర్మను తమ కోర్టుకు బదిలీ చేయరాదని ఆందోళన చేస్తోంది. వర్మ నివాసంలో లెక్కలేనన్ని కరెన్సీ నోట్లు బయటపడిన నేపథ్యంలో వర్మ గతంలో ఇచ్చిన తీర్పులన్నీ మరోసారి విచారించాలన్న వాదన ఎక్కువగా తెరమీదకు వస్తోంది. కరెన్సీ కట్టల ఉదంతంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై ఎలాంటి నేర విచారణ జరపకూడదన్న 1991 నాటి సుప్రీం కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అడ్వకేట్ మాథ్యూస్ నెడుంపారా తదితరులు కేసు వేశారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ జవాబుదారీ తనాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై కేసు నమోదుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ కరెన్సీ నోట్ల ఉదంతం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఈ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. ప్రజాస్వామ్య ంలో పారదర్శకతకు ప్రాధానం ఇచ్చే న్యాయవ్యవస్థలో ఇలాంటి అవినీతి ఆరోపణలు ముసురుకోవడం ప్రజల కు ఆందోళన కలిగిస్తోంది, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులే అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మార్కండేయ కట్జూ గతంలో వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావిం చవలసి ఉంది.అలహాబాద్ హైకోర్టులోని న్యాయ మూర్తుల్లో అవినీతికి పాల్పడుతున్న వారి వివరాలను బయటపెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జస్టిస్‌వర్మ కూడా అలహాబాద్ హైకోర్టులో పనిచేసినప్పుడు ఒక ప్రయివేట్ సుగర్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కయి ఒక ప్రయివేట్ బ్యాంకు రుణాల భాగోతంలో పాలు పంచుకున్నారని ఆరోపణలు 2018 లో వచ్చాయి. ఆనాడు అలహాబాద్ హైకోర్టు కూడా జస్టిస్ వర్మపై విచారణకు పూనుకుంది. ఈ కారణం వల్లనేమో జస్టిస్ వర్మ భాగోతం తెలిసిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌వర్మను తమ వద్దకు బదిలీ చేయరాదన్న డిమాండ్‌తో ఆందోళన సాగిస్తున్నారు. ఈ సంఘటన తనను ఎంతగానో బాధపెట్టిందని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్, జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై చర్చించడానికి పార్టీల ఫ్లోర్‌లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలీజియమ్ వ్యవస్థ లోని లోపాలను తీర్చిదిద్దడానికి జాతీయ న్యాయనియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి) చట్టాన్ని తిరిగి అమలు లోకి తీసుకురావలసిన అవసరాన్నిప్రస్తావించారు.కార్య నిర్వాహక , న్యాయవ్యవస్థ, శాసనసభలు ఒకదానికొకటి వ్యతిరేకంగా పోటీ పడుతున్నట్టు భావించరాదని సూచించారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించే ఈ చట్టాన్నిపార్లమెంట్ ఉభయ సభలూ 2014 లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించినా 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది. న్యాయమూర్తుల నియామకంలో బంధుప్రీతి, పక్షపాతం వంటి ఫిర్యాదులు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రీ సర్వే ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**మంత్రాలయం:** మంత్రాలయం మండలం చెట్నహళ్లిలో. జరుగుతున్న భూముల రీ సర్వే ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శుక్రవారం తనిఖీ చేశారు రీ సర్వే సంబంధించిన అంశాలపై గ్రామ సచివాలయంలో సర్వేర్లు పంచాయతీ సెక్రెటరీ డిజిటల్ అసిస్టెంట్ తో సమీక్ష సమావేశం త నిర్వహించారు అనంతరం భూములు రి.సర్వే పై గ్రామ ప్రజలు అభిప్రాయాన్ని తెలుసుకున్నారు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా. రీ సర్వేను పకడ్బ్యాధిగా .చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే అశోక్ మరియు సచివాలయం డిపార్ట్మెంట్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నూతన గౌరవ అధ్యక్షులుగా ఖాజా పీర్



**ప్యాపిలి:** పట్టణంలోని జామియా మసీద్ నూతన కమిటీని శుక్రవారం ముస్లిం సోదరులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మైనార్టీ నాయకులు ఖాజా పీర్, అధ్యక్షులు గా మహబూబ్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా జహంగీర్ సాహెబ్, సెక్రటరీగా కాలే మహబూబ్ సాహెబ్, ట్రెజరర్గా మిర్చి ఖాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జామియా మసీదు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గౌరవాధ్యక్షులు ఖాజా పీరు మాట్లాడుతూ జామియా మసీదు, మైనారిటీల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా తమ నూతన కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన కమిటీకి పట్టణ ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు:-** పదవి అంటే అలంకారం కాదు ప్రజల పట్ల మనకు పెరిగిన బాధ్యతగా భావించాలి అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూటమి నాయకులకు తెలిపారు. పెదవేగిలోని దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం పలుగ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వినతులు స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఏలూరు రూరల్ మండలం వైస్ ఎంపీపీగా ఎన్నికైన గండికోట నాగరాజు శుక్రవారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా వైస్ఎంపీపీగా ఎన్నికైన గండికోట నాగరాజుని ఎమ్మెల్యేప్రభాకర్ అభినందించారు.ఏలూరు రూరల్మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు,తెలుగు యువతఅధ్యక్షులు మోతుకూరి నాని,ఏలూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ నేతల రవి కొల్లేటి సంఘం అధ్యక్షులు సైదు సత్యనారాయణ కూటమినాయకులు కమ్మ శివరామకృష్ణ,దశరథరామయ్య,జమలయ్యపలువురునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పలక జీడి వారపు సంతలో ర్యాలీ



**కొయ్యూరు :** అల్లూరి జిల్లా కొయ్యూరు యు .చీడిపాలెం పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన పలకజీడి వారపు సంతలో ఈ రోజు మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ జరిగింది. వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు అంటూ ర్యాలీ నిర్వహించారు.

## తెలంగాణలోని ఈ జిల్లాలకు తీవ్రమైన ఎండల అలర్ట్

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి.ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఇక, రాగల నాలుగు రోజులపాటు ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని పేర్కొంది.ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.గత రెండు రోజుల నుంచి సాధారణ ఉష్ణోగ్రతలు నమోదుకాగా ఒక్కసారిగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే ఒక డిగ్రీ అధికంగా నమోదైందని వాతావరణశాఖ తెలిపింది.రాబోయే నాలుగు రోజులు ఉత్తర, దక్షిణ, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. ప్రస్తుతం ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.పశ్చిమ జిల్లాల్లో 36 డిగ్రీల నుంచి 40 వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.హైదరాబాద్లో సాధారణం కంటే ఒక డిగ్రీ అధికంగా నమోదవుతుందని పేర్కొంది.మార్చి నెలాఖరు నుంచి తెలంగాణలో వడగాల్పులు వీచే అవకాశ ముందని వాతావరణశాఖ వెల్లడించింది.ఇక,ఉమ్మడి నల్గొండజిల్లాలో ఎండతీవ్రత ఎక్కువగానే ఉంటోంది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజుల నుంచి పలు ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.శుక్రవారం అత్యధికంగా నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో 41.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్గొండజిల్లాలో 20 ప్రాంతా ల్లో ఆరెంజ్ హెచ్చరిక స్థాయిలో 41డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.మరో పది ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 3 ప్రాంతాలు, యాదాద్రి జిల్లాలో 13ప్రాంతాల్లో 40డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రానున్న నాలుగు రోజులపాటు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుకానున్న క్రమంలో ప్రజలుతగుజాగ్రత్తలు తీసుకోవాల.

## జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపాదులను ఏర్పాటు చేయటంతో పాటు, పొదుపు చేయడంపై విస్తృత అవగాహనకల్పించాలి...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారి...



**భీమవరం:** శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇటీవల అమరావతిలో జరిగిన ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాకు సంబంధించి ప్రస్తావించిన అంశాలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపా దులను ఏర్పాటుచేసి, సంపాదనను పొదుపు చేసుకోవడం ఎలాగో పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలన్నారు .మహిళా గ్రూపులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ రణాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కొంత మంది భవిష్యత్తు అవగాహన లేక పొందిన రుణాలతో విలాస వంతమైన వస్తువులను కొనడం,వాటిని తీర్చడానికి మళ్లీ అప్పుల ను అప్పులను చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఏదైనా కార్యక్రమం చేస్తున్నప్పుడు ఆడంబరాలకు పోకుండా ఖర్చు చేయడం అలవాటు చేసుకుంటే, పొదుపు వలన భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించాలని ఎక్కువ డబ్బును ఫీజులు రూపేనా చెల్లించి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇంజనీరింగ్ వంటి కోర్సులు కన్నా ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు తక్కువ ఖర్చుతో పూర్తి అవడమే కాకుండా, ఉద్యోగ అవకాశాలు నూరు శాతం ఉన్నాయని ఈ విష యమై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ అనుబంధ శాఖలు,డి ఆర్ డి ఏ, పరిశ్రమలు, డ్వామా, మున్సిపల్ శాఖలలో జరుగుచున్న కార్యక్రమాలపై ప్రధానంగా ప్రస్తావించారు.వ్యవసాయం, హార్టికల్చర్ వేస్టేజ్ ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఆలోచన చేయాలన్నారు. కొబ్బరి పీచు ద్వారా బై ప్రొడక్షన్ తయారుచేసి మార్కెటింగ్కు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కోనసీమలో ఉన్న కోకోనట్ బోర్డుకు కొబ్బరి రైతులను తీసుకొని వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు నవధాన్యాలతో మూడోవ పంటను వేసి భూసారాన్ని పెంపొందించేలా చూడాలన్నారు.25 శాతం ప్రజలు స్థానికంగా వినియోగించే ధాన్యము రకాలను పండించాలన్నారు.గేదెలు,ఆవులు ద్వారా వచ్చే పేడను కంపోస్ట్గా వినియోగించి,తద్వారా వాటి యజమానులకు ఆదాయం సమకూర్చాలన్నారు సాధ్యమైనంత ఎక్కువ కాటిల్ షెడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారిని ఆదేశించారు. ఎంత మందికి పశువులు ఉన్నాయి, ఇంకా ఎంతమందికి పశువులు అవసరం వివరాలను సేకరించి అవసరమైన వారికి పశువులను అందజేసేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.సరైన రీతిలో జిల్లాలో గుర్రపు డెక్క నుండి వర్మీ కంపోస్ట్, తదితర వస్తువులను రూపొందించడానికి పెద్ద ఎత్తున ఆలోచన చేస్తున్నట్లు వివరించారు.హొటల్స్ ఫంక్షన్ హాల్స్ లో పెద్ద మొత్తంలో వచ్చే వేస్ట్ ను డిస్పోస్ చేసేలా వారు వద్దనే కంపోస్ట్ ఫిట్స్ ను ఏర్పాటు చేసుకునేలా తీర్మానించి సదరు యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు.వేసవి వేడి గాలుల నుండి ప్రజలు రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్స్ బాయిలర్ యూనిట్స్ కూడా ఏర్పాటు చేసేలా చూడాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు ఎక్కువ డిమాండ్ ఉందని, జిల్లాలో పెద్ద మొత్తంలో పోలీ హౌసెస్, గ్రీన్ హౌసెస్ నిర్మాణాలకు ఎంటర్పెన్యూర్స్ను ప్రోత్స హించాలన్నారు .తద్వారా నాణ్యమైన ఫలాలు, కూరగాయలు, పువ్వులు ఉత్పత్తికి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు.సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డి ఆర్ డిఏపి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఏవో జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి దేవేంద్ర కుమార్, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, పరిశ్రమ శాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ కే.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ జవ్వార్ హుస్సేన్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారి అప్పారావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై వేసిన విద్యుత్ బారాలను రద్దు చేయాలి సిపిఎం డిమాండ్



**మంత్రాలయం:** కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్తు బారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అంజి బాబు డిమాండ్ చేశారు సిపిఎం కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంత్రాలయం విద్యుత్ ఏ ఈ కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించి. ఏఈ. గోవింద్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు వేస్తుందని విమర్శించారు అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువ ఉంటున్నాయని అన్నారు ఫిక్స్ చార్జీల పేరుతో, కస్టమర్ చార్జీల పేరుతో, ఆలస్యమైందని సాకుతో 25 సర్ చార్జి, కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని రీకనెక్షన్ పేరుతో చార్జీలు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు 2014 -19 వినియోగించుకున్న విద్యుత్ చార్జీలను ట్రూ అఫ్ చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారని అన్నారు కాకుండా 2022 -23, 2023 -24 సంవత్సరాలలో కట్టిన బిల్లుల పైన మళ్లీ అదనంగా సర్దుబాటు చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారని విమర్శించారు ప్రతినెల యూనిట్ కు 40 పైసలు గత నెలవాడిన కరెంటు చార్జి పైన తర్వాత నెల వసూలు చేస్తున్నారని తెలిపారు దీనికి తోడు సుంకం వసూలు చేసి ఖజానా నింపుకుంటున్నారని అన్నారు ఈ రకంగా విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే దొడ్డి దారిన ప్రజల పైన భారం వేస్తున్నారని వీటిని అన్నింటినీ రద్దు చేయాలని కోరారు స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు ఈ కార్యక్రమంలో.. బి.ఎస్.ఎస్. జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవపుత్ర. సిపిఎం మంత్రాలయం మండల శాఖ కార్యదర్శి జయరాజు నాయకులు ప్రాణేష్ అంజి . తదితరులు పాల్గొన్నారు

## నాగలదిన్నె తుంగభద్ర నది నుండి అక్రమ ఇసుక తవ్వకాలు

### ఆ ఏడు ట్రాక్టర్లు ను పట్టుకునే అధికారులు కరువయ్యారు

**ఎమ్మిగనూరు:** తుంగభద్ర నాగలదిన్నె నది.ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అధికారుల సహకారంతో చక్కగా ఎటువంటి ఆటంకాలు లేకోకుండా కొనసాగుతోంది. గతంలో 30 ట్రాక్టర్లు ఇసుక తరలించేవి వీటిపై ప్రజలు ఫిర్యాదులు చేయడంతో అధికారులు నామమాత్రంగా వాటిని ఆపారు. ఇది రాజకీయ పెద్దలకు సహించలేదు. తమ అధికారం ఉండగా మా ట్రాక్టర్లని ఆపడం ఏమిటి?అని ఈ అక్రమ వ్యాపారాన్ని ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నారు.ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఏ అధికారి పట్టించుకోకూడదు మా ట్రాక్టర్లు ఇసుక రవాణా చేయాల్సిందేనని అధికారులను ఆదేశించారు. నాయకులకు అనుకూలంగా ఉండే ఏడు ట్రాక్టర్లని నిర్ణయించుకొని ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. వీటిని పోలీసులు, తాసిల్దారు అడ్డుకోవడం జరగనిపని.ఇసుక అక్రమ రవాణాలో రెవెన్యూ, పోలీసు అధికారులకు మామూళ్ళు కూడా ఇస్తున్నారు. ఈ ఏడు ట్రాక్టర్లు కాకుండా ఇతర ట్రాక్టర్లలో ఇసుక రవాణాచేస్తే వాటిని పోలీసులు పట్టుకుంటున్నారు.కేవలం ఆ ఏడు ట్రాక్టర్లే ఇసుక రవాణా చేయాలని చెబుతున్నారు.ఆ ఏడు ట్రాక్టర్లు నందవరం తాసిల్దారు -పోలీస్స్టేషన్ ముందు నుండి రాత్రి పగలు అక్రమ ఇసుక రవాణా చేస్తూనే ఉంటాయి.స్థానిక ప్రజలు ఆ ఏడు ట్రాక్టర్లను



గవర్నమెంట్ ట్రాక్టర్లు అని పిలుచుకుంటున్నారు.అవినీతి, అక్రమాలకు కూడా రాజముద్ర వేయాల్సిన పరిస్థితి వచ్చింది.ఎమ్మిగనూరు ప్రాం తంలో రాజకీయ అక్రమాలను అవినీతి దందాలను అరి కట్టే పరిస్థితి దగ్గర్లో కనపడ డం లేదు కేవలం ప్రజలు గమనించి జాగ్రత్త పడాల్సిందే. ఇట్లు కోనేరు నాగేంద్ర ప్రసాద్.

## జీవో 117 రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదలు తెలియచేసిన కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్



**మంత్రాలయం :** మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని మంత్రాలయం,పెద్దకడుబుర్, కోసిగి, కౌతాళం మండలాలలో గల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి మౌలిక వసతులు ఉపాధ్యాయుల కొరత తదితరు అంశాలపై ఇంచార్జ్ గారి క్యాంపు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ . ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి. జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు నాలుగు మండలల ఎంఈఓ లకు వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి మండలంలోని పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు తాగునీరు మరుగుదొడ్లు సమస్య లేకుండా చూడాలన్నారు. అలాగే ఎక్కడైనా టీచర్ల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని అన్నారు. పాఠశాలలు భవనాలు శిధిలావస్థలో ఉంటే వాటి స్థానంలో కొత్త వాటిని నిర్మించేందుకు ప్రతిపాదనలుతమకు తెలియచేయాలనీ సూచించారు.అనంతరం డీఈవో మాట్లాడుతూ జీవో 117 రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి డిఇఓ ధన్యవాదలు తెలియచేసారు.

## ప్రజల యోగక్షేమాలు ప్రజాప్రతినిధులు పట్టించుకోరా?

### ప్రజా ప్రతినిధుల పని తీరు పట్ల పలువురు అసంతృప్తి



**కొయ్యూరు, :** ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు అవసరం తీరేక కనీస%శీ% ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని ,మండల వాసులు నేరుగా ఆరోపిస్తున్నారు. ఇలాంటి నాయకులను ఒక్కసారితో ప్రజలు పక్కన పెడతారని కురువృద్ధుల అభిప్రాయం., పాడేరు నియోజకవర్గంలో ప్రస్తుత ప్రజాప్రతినిధుల పనితీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితులలో గిరిజన ప్రాంత రాజకీయాలలో రెండవ దపా పదవులు చేపట్టిన ప్రజా ప్రతినిధులు అరుదని, గత గిరిజన రాజకీయ పరిస్థితులను నెమరు వేసుకుంటున్నారు.అలాగేగిరిజన ప్రాంత రాజకీయాలలో జరగబోయే పరిస్థితుల పట్ల జోస్యం చెబుతున్నారు. ప్రస్తుత మండల స్థాయి, రాష్ట్రస్థాయి, కేంద్ర స్థాయి నాయకుల పనితీరును రచ్చబండలపైచర్చించుకుంటూన్నారు.. సమస్యలపై నాయకులు పరిశీలించరు, పట్టించుకోరు, సరి కదా! కనీసం పలు పత్రికలలో వచ్చిన కథనాల సమస్యలపై సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీయకపోవడం శోచనీయం. అధికారులతో నాయకులు కుమ్మక్కై ప్రజా శ్రేయస్సు పక్కన పెడుతున్నారని పలువురి అభిప్రాయం. పలువురు అధికారులు నాయకులు ఉన్న మండల కేంద్రంలోనే పలు సమస్యలు తలెత్తాయి. ఇక మారుమూలప్రాంత పరిస్థితులను అర్థం చేసుకోవచ్చును. మారుమూల గ్రామాలలో పక్కా గృహాలు నిర్మాణ పనులు మధ్యంతరంగా నిలిచిపోయాయి. మండలంలో సాగునీరు, తాగునీరు సమస్య తలెత్తింది.మండల కేంద్రంలో సంవత్సరాలు తరబడి ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదు. మందుల కొరత, వైద్యులు రారు. మండల కేంద్రంలో పలు శాఖల అధికారులు మఖం ఉండరు. కొన్ని వసతి గృహాల హెచ్ఎంలు, వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదు. మైదాన ప్రాంతాల్లో మఖాముంటూ, మన్యములు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల మరణాలను సైతం కాతర చేయడం లేదు. బాలికల వసతి గృహాలలో పరిస్థితి మరి అధ్వానంగా తయారయింది. మండల కేంద్రంలో కస్తూరి"బా" గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పరిమళ స్థానికంగా మఖాం ఉండడం లేదు. ఉదయం 11 గంటలకు వసతి గృహాన్ని సందర్శించి, సాయంత్రం నాలుగు గంటలు కాకుండానే మైదాన ప్రాంతాలకు మారలి పోతున్నారు. పరీక్షల సమయంలో సైతం విద్యార్థు ల విద్యా బోధన పక్కన పెట్టి మైదాన ప్రాంతాలకే పరిమితమవడం విధుల పట్ల ఆమె అశ్రద్ధ వైఖరి తేటతెల్లమవుతుంది. సాయంత్రం వేళ వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఆగతాయిలు సంచరిస్తూ విద్యార్థిణీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.ఇదంతా స్థానిక నాయకుల కళ్ళముందే జరుగుతుంది,. చూస్తూనే ఉన్నారు. పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో విధులు సక్రమంగా నిర్వహించని అధికారుల పట్ల నాయకుల చూపుతున్న ఉదారస్వభావం తేటతెల్లమవుతుందని, నమ్మి ఓట్లు వేసిన ప్రజల పట్ల అశ్రద్ధ వైఖరి కనబడుతుందని పలు ఆరోపణలు వెలువడుతున్నాయి.ఈ పరిస్థితులలో స్థానిక ప్రజాప్రతినిధులపట్ల వచ్చిన ఆరోపణ "మచ్చను" మాపు కునే అవకాశం ప్రజా ప్రతినిధుల ముందు పరిపాలన పైనే ఆధారపడి ఉంది.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు మంత్రి పదవి ఇవ్వాలి



**మద్నూర్:మార్చ్ 28,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు మంత్రి పదవి ఇవ్వాలని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం రోజున మద్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరాస్ సాయిలు మాట్లాడుతూ:- జుక్కల్ నియోజకవర్గం ఏర్పాటు చేసినప్పటి నుంచి మంత్రి పదవి దక్కలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సలబత్పూర్ హన్మాన్ మందిర్ చైర్మన్ రామ్ పటేల్, మద్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు హన్మంత్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీను పటేల్,సింగిల్ విండో మాజీ చైర్మన్ కొండ వార్ గంగాధర్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, మెనూర్ మాజీ సర్పంచ్ విట్టల్ గురుజి తదితరులు ఉన్నారు.

# బిచ్కుంద మండలంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి ప్రత్యేక సమావేశం



**బిచ్కుంద: మార్చ్ 28,** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ బిచ్కుంద మండల బిజెపి కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై సమావేశం నిర్వహించి దేశానికి ఒకే దేశం ఒకే ఎన్నిక పద్ధతి ఎంతో అవసరం ఎన్నికల ఖర్చు ప్రభుత్వానికి ఆర్థికంగా కూడా మిగులుబాటు అవుతుందని బిజెపి పార్టీ అధ్యక్షుడు శెట్పల్లి విష్ణు అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల ఇన్చార్జి శివాజీ పటేల్, జనరల్ సెక్రెటరీ జాదోవ్ పండరి, బీజేవైఎం మండల అధ్యక్షులు బుడాల గంగారాజ్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం పిరాజి, మల్లికార్జున్, భూత అధ్యక్షులు బాలు కల్లాలి, సంతోష్ పటేల్, మొగులు గొండా, భూపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిగూడ వారసంత (అంగడి బజారు) వేలం, రూ. 3,22,200/-కుమ్మరి శ్రీనివాస్ పాట పాడి కైవసం



**బెజ్జూర్ :మార్చి 28** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలకేంద్రంలోని లంబాడిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడిగూడ వారసంత (బజారు,)2025-2026సం వత్సరా లకు గాను శుక్రవారం వేలంపాట ఉదయం 10-30గంటల నుండి మధ్యాహ్నం 1-00వరకు గ్రామపంచాయతీ ఆవరణలోఎంపీ ఈ ఓ గౌరీసంకర్, ప్రత్యేక అధికారి, మకాబుల్ హుస్సేన్ కార్యదర్శిగురుదాస్, ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా గ్రామస్తులు పాల్గొన్నారు. వేలం పాటలో మొదటిగా డి ఎల్ పి ఓ రేట్ 3,21,600,రూపాయలు కాగా,లంబాడిగూడ (భోగడగూడ) గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ వేలం పాటలో పాల్గొని 3,22,200రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారని,లంబాడిగూడ జీపీఇంచార్జీ కార్యదర్శి గురుదాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వక్ఫ్ సవరణ బిల్లు.. రాజ్యాంగంపై దాడి

**సిర్పూర్(టి) ఖాదీమ్ మజీద్ ఆయా మసీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లింల నిరసనలు**



**సిర్పూర్ టౌన్: మార్చ్28,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఖాదీమ్ మజీద్ ఆయా మసీదుల వద్ద ముస్లింల భారీ నిరసన.
కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రజా స్వామ్యం,రాజ్యాంగంపై దాడిగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పేర్కొంది. ఈ బిల్లుకు నిరసనగా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఖాదీమ్ మస్జీద్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించి శాంతియుతంగా నిరసన చేసిన అనంతరం మండల ముస్లింలతో కలసి ఖాదీమ్ మస్జీద్ ఇమామ్ ఉసమా బిన్ ఆవ్వద్ మాట్లాడుతూ..శుక్రవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం ఆయా మసీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశామని ఈ సంద ర్భంగా తెలియజేశారు. శతాబ్దాల కాలం నుంచి బలంగా ఉన్న మన దేశ బహుళ మత సమాజ సామరస్యాన్ని దెబ్బ తీసేందుకు బీజేపీ నిరంతరంగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొచ్చార ని ఆరోపించారు.తప్పుడు ప్రచారం చేయడం, దురభిప్రాయాలను సృష్టించడం ద్వారా మైనారిటీ వర్గాలను బూచిగా చూపేందుకు బీజేపీ యత్నిస్తోందని విమర్శించారు. వక్ఫ్ బిల్లు పూర్తిగా లోపభూయిష్టమని పేర్కొన్నారు. వక్ఫ్‌లను నిర్వహించేందుకు గత చట్టాల ద్వారా ఏర్పాటు చేసిన సంస్థల స్థాయి, అధికారాన్ని తగ్గించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ ప్రయోజనాల కోసం భూమిని ఎవరు దానం చేయవచ్చో నిర్ణయించడంపై ఉద్దేశపూర్వకంగా అస్పష్టత ఇచ్చారని, వక్ఫ్ నిర్వచనాన్నే మార్చారని వారు ఆరోపించారు. వక్ఫ్ పాలనను బలహీనం చేసేందుకు ప్రస్తుతం ఉన్నచట్టంలోని నిబంధనలు తొలగించారని, వక్ఫ్ భూములను అక్రమించిన వారికి రక్షణ కల్పించేలా మార్పులు చేశారని ఆరోపించారు.సవరణ బిల్లు జోలికి రాకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సివిల్ కోర్టుల విస్తరణ నోటిఫికేషన్ జి ఓ లు చెల్ల నేరవు

**హైకోర్టు నందు ఆదివాసి సేన సంఘం**
**వారు వేసిన కేసులో తుది తీర్పు వెల్లడి**
**ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి**



**ఉమ్మడి ఆదిలాబాద్:మార్చి 28,** :తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో గల ఉమ్మడి జిల్లాలను విభజిస్తూ 33 రెవిన్యూ జిల్లాలుగా ఉన్నతీకరించినది. అందులో భాగంగా 2022 సంవత్సరంలో 33 జిల్లాలకు అనుగుణంగా ఆయా జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలతో సహా అన్ని ప్రాంతాలకు సివిల్ కోర్టుల చట్టంను వర్తింప చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు నోటిఫికేషన్ల ద్వారా పలు జి ఓ లను జారీ చేశారు.ఆ తర్వాత అవే జి ఓ లకు అమెండ్మెంట్ లు తీసుకు వస్తూ మరి కొన్ని జి ఓ లను నోటిఫికేషన్ల ద్వారా జారీ చేశారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో జిల్లా కోర్టు పరిధిలో జారీ చేసిన నోటిఫికేషన్ జి ఓ లో మాత్రం ఏజెన్సీ ప్రాంతం నుండి మినహాయింపు అని ఇచ్చినప్పటికీ మిగతా కింది స్థాయి కోర్టుల పరిధి విషయంలో మాత్రం ఎలాంటి మినహాయింపులు ఇవ్వకుండా నోటిఫికేషన్ జారీ చేశారు. ఇట్టి విషయాన్ని ఆదివాసి సేన సంఘం వారు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికి అధికారుల నుండి ఎలాంటి స్పందన రాక పోవడంతో తప్పనిసరి పరిస్థితులలో వేరే మార్గం లేక ప్రముఖ హైకోర్టు న్యాయవాది సి.హెచ్. రవి కుమార్ గారి ద్వారా గౌ.హైకోర్టు నందు కేసు దాఖలు చేశారు. గౌరవ హైకోర్టు వారు కేసును ఆమోదించి ప్రభుత్వ అధికారులను వెంటనే కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. కోర్టు వారి నోటీసులకు కూడా అధికారులు సరియైన సమయంలో స్పందించకపోవడంతో ఆగ్రహించిన కోర్టు వారు స్పందించని అధికారులకు రూ.10000/- (రూ . పది వేలు మాత్రమే) జరిమాన విధిస్తూ అట్టి డబ్బులు పిటిషనర్ కు చెల్లించాలని ఆదేశించారు. ఇట్టి కేసులో పిటిషనర్ తరపు న్యాయవాది సీ.హెచ్. రవి కుమార్ గారు ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక కోర్టులకు సంబంధించిన 1874 షెడ్యూల్ జిల్లాల చట్టం మరియు తెలంగాణా ఏజెన్సీ రూల్స్ చట్టం 1924 గురించి కోర్టు వారికి వివరిస్తూ బలమైన వాదనలు వినిపించారు. ఏదైతే సివిల్ కోర్టుల చట్టం 1972 ఉందో అందులోనే సబ్ సెక్షన్ 1(3) చట్టం ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించదని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఉద్దేశ్యపూర్వకంగా ఆ జీ ఓ లను జారీ చేశారని, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత పరిరక్షణకు మరియు వివాదాల పరిష్కారానికి పైన తెలిపిన ప్రత్యేక కోర్టులకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికి వాటిని కాదని అన్ని ప్రాంతాలకు వర్తించే విధంగా జి ఓ లు తీసుకు రావడం ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 244కు విరుద్ధం అవుతుందని మరియు అన్యాయం, నిరంకుశ వ్యతిరేక ఆర్టికల్స్ అయిన 14,19 మరియు 21 ల ఉల్లంఘన జరిగినట్లు అవుతుందని, ఆ ప్రాంత గిరిజనులకు ఇది తీవ్ర హాని చేసినట్లవుతుందని, ఇది భవిష్యత్తులో గిరిజనులకు పూడ్చలేని నష్టం కలిగించే విధంగా ఉంటుందని కోర్టు వారికి వివరించగా వాదనలు విన్న కోర్టు వారు ప్రభుత్వాధికారులకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించగా తమ తప్పును ఒప్పుకుని జరిగిన పొరపాట్లకు గౌరవ కోర్టు వారు ఆదేశించిన విధంగా ఆ జి ఓ లను సరి చేసుకుంటామని లేదా ఫ్రెష్ నోటిఫికేషన్లు జారీ చేస్తామని గౌ.కోర్టు వారికి తెలియజేయటం జరిగినది. ఏ చట్ట విస్తరణ కైతే నోటిఫికేషన్ లు జారీ చేశారో అదే చట్టంలో ఏజెన్సీ ప్రాంతాలకు ఈ చట్టం చెల్లదు అని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు దానిని పట్టించుకోక పోవడం శోచనీయమని, మరియు ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు ఉద్దేశ్య పూర్వకంగానే ఈ జి ఓ లు జారీ చేసినట్లు అనుమానాలు కలుగుతున్నాయని పిటిషనర్ ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత చట్టాలను గౌరవించి వాటిని అమలు పరచే దిశగా ప్రయత్నించాలని లేని ఎడల ఏజెన్సీ ప్రాంతం మొత్తం వినాశ నానికి గురై ఆదివాసుల ఉనికి అస్థిత్వం కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలకు, ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక చట్టాలకు అతీతంగా ప్రభుత్వాలు, ప్రభుత్వాధికారులు ఏ మాత్రం వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినా అట్టి వారికి వ్యతిరేకంగా ఇక నుండి చేసిన పొరపాట్లకు తగిన శిక్ష పడే వరకు న్యాయ బద్ధంగా చట్టబద్ధంగా తీవ్ర ఆందోళనలు ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల రక్షణ కొరకు సమస్యల పరిష్కారం కొర కు, అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చట్టాలను ప్రభు త్వాలు తప్పకుండా అమలు పరచాల్సిందే నని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల ఏజెన్సీ ప్రాంత పరిరక్షణకు మరో కుంరం భీం లా ఉద్యమాలకు పూను కుంటామని ఆయన హెచ్చరించారు.

# కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేయాలి



**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్**

**హైదరాబాద్ :మార్చి 28,** కేంద్రంలో బీసీలకు ప్రత్యేక పత్రిక శాఖ ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం గురించి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కేంద్రంలో ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని పలు సందర్భాల్లో డిమాండ్ చేసినా ఫలితం లేదని, ఇప్పటికైనా కేంద్రం ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని, ప్రస్తుతం కేంద్రంలో 58 మంత్రిత్వ శాఖలతో పాటు కేంద్ర ప్రభుత్వాధినం లో 93 విభాగాలు ఉన్నాయని కానీ నేటికీ కేంద్రస్థాయిలో ఓబీసీల సంక్షేమ అభివృద్ధి చూసుకోవడానికి ప్రత్యేక విభాగం లేదని,ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని, క్రీడలు సాంస్కృత కార్యకలాపాలు ఇతరత్ర ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని,ఇటీవల మత్స్యశాఖ, సహకార శాఖలు సృష్టించారని కానీ జనాభాలో 56% ఉన్న బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర స్థాయిలో ఉపాధి విద్య స్థానిక సంస్థల ఎన్నికల్లో 27% రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయని, జాతీయ బీసీ కమిషన్, జాతీయ బిసి కార్పొరేషన్లు ఉన్నాయని ఇటీవల బీసీ పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పడిందని,బీసీ రిజర్వేషన్లు ఇతర సమస్యలపై అనేక చట్టపరమైన వివాదాలు ఉన్నందున బీసీల రిజర్వేషన్లకు సంబంధించి అనేక సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయని, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ల సబ్సిడీ రుణ పథకాలు, అనేక రాష్ట్రాల లో అనేక పథకాలు బీసీలకు అభివృద్ధి కొరకు ఉద్దేశించి వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయాలి కాబట్టి వారికి సరైన పర్యవేక్షణ అవసరమని,కాబట్టి కేంద్ర స్థాయిలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని బీసీలకు సంబంధించిన అనేక సమస్యలు వారి రిజర్వేషన్లు వెలుగులోకి వస్తున్నాయని ఆయన అన్నారు.ఈ పరిస్థితులలో కొన్ని దశాబ్దాలుగా ఆలస్యమైనప్పటికీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతమైన అభివృద్ధి కోసం బీసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రిటైర్డ్ రెవెన్యూ అధికారి అబ్దుల్ ముబీన్ ఆధ్వర్యంలో సిర్పూర్(టి) జీషాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు



## పాల్గొన్న పట్టణ ప్రజలు, యువకులు, బంధువులు

**సిర్పూర్ టౌన్: మార్చి 28,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని జీషాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్ లో రిటైర్డ్ రెవెన్యూ అధికారి అబ్దుల్ ముబీన్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అబ్దుల్ ముబీన్, కుమారులు అబ్దుల్ మొయిజ్,మోసిన్,అబ్దుల్‌తాజ్ లతో కలిసి పట్టణ ప్రజలకు, బంధువులకు, స్నేహితులకు,సమాచారం అందించారు. ప్రతి ఒక్కరి ని పిలిపించి ప్రత్యేక ప్రార్థన లతో ఇఫ్తార్ విందు చేయించారు.ఈ విందులో ప్రతే క్య%శీ%గా ఖర్జూర పండ్లు స్వీట్లు,వివిధ రకాల పండ్లు బజ్జీలు పకోడీలు,మిర్చిలు సమోసాలు వివిధ రకాల చిరు తిండిలతో ఉపవాసం రోజా ను విరమించారు. అనంతరం మగ్రిబ్ నమాజ్ చదివిన తరువాత ప్రతేక్య ప్రార్థన చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏటా కూడా మండలంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు చేయించారు.మగరీబ్ నమాజు అనంతరం అందరికీ (అన్నదాన) కార్యక్రమం భోజనాలు ఏర్పాటు చేశారు.రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందుతో పాటు అన్నదాన కార్యక్ర మాలు చేపట్టడానికి చాలా గొప్ప విశేషం ఉంటుందని మత పెద్దలు అభిప్రాయం. ఈ నెలలో ఒక పుణ్యం చేస్తే 70 పుణ్యా ఫలితాలు దొరుకుతాయని ముస్లిం సో దరులు దానధర్మాలు ప్రత్యేకంగా రంజాన్ మాసంలోనే ఎక్కువ చేస్తారు.నెల రోజు ల పాటు కఠిన ఉపవాస లతో శరీరం ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వ పాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెప్తారు.సహార్ నుంచి సూర్యాస్త మయం సమయంలో జరిపే ఇఫ్తార్ వరకు పచ్చి మంచినీళ్లు సైతం తాగకుండా కఠిన ఉపవాసలు చేస్తారు. ముస్లింలు పవిత్రంగా భావించే పవిత్ర ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలో నే ఆవిర్భవించందన్నారు. ప్రతి ముస్లిం సోదరులకు రంజాన్ పండగ అత్యంత భక్తిశ్రద్ధలతోజరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారి అబ్దుల్ ముబీన్,అబ్దుల్ మోయిజ్ అబ్దుల్ తాజ్,అబ్దుల్ కలీం,అబ్దుల్ తాజిమ్ అబ్దుల్ రఫీఖ్,అబ్దుల్ హాలీం, ప్రముఖులు ప్రజలు,బంధువులు తది తరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వణికిన బ్యాంకాక్ లో ఎమర్జెన్సీ... లాక్ డౌన్ ఎందుకంటే

**బ్యాంకాక్ :**బ్యాంకాక్, మయన్మార్ లను వరుస భూకంపాలు వణికించాయి. మయన్మార్ లో 12 నిమిషాల వ్యవధిలో రెండు వరుస భూకంపాలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై ఈ భారీ భూకంపాల తీవ్ర 7.7గా నమోదైంది. ఇదే సమయంలో.. పొరుగున ఉన్న థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో 6.4, 7.3 తీవ్రతతో రెండు వరుస భూకంపాలు సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురై.. ఇళ్ల నుంచి పరుగులు తీశారు. ఈ భారీ భూప్రకంపనల దాటికి అనేక భవనాలు ఊగిపోగా.. మరికొన్ని భవనాలు నేలమట్టమయ్యాయి. ఇదే సమయంలో.. ఓ భారీ భవంతి పై అంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్ లోని నీరు కిందకు పడుతున్న దృశ్యాలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల ఓ భవంతి పేకమేడలా కూలిపోయింది. ఈ సమయంలో థాయిలాండ్ ప్రధాని అత్యవసర స్థితిని ప్రకటించారు. అవును... తాజాగా వరుసగా సంభవించిన వరుస భూకంపాలతో బ్యాంకాక్ నగరం వణికిపోయింది. ఈ సమయంలో ఇప్పటికే మృతుల సంఖ్య 40 దాటినట్లు కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో థాయిలాండ్ ప్రధాని షినవత్ర.. ఎమర్జెన్సీ పరిస్థితిని



ప్రకటించారు. మరోపక్క కూలిన భవనాల శిథిలాల కింద ఇంకా కార్మికులు ఉండి ఉంటారని అంటున్నారు. దీంతో.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలను ప్రధాని షినవత్ర దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మరోపక్క... మరో భూమి కంపించే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో అధికారులతో బ్యాంకాక్ లోని భవనాలను ఖాళీ చేయిస్తున్నారు. ఇదే సమయంలో.. మెట్రో, రైలు నిలిపేశారు. విమానాశ్రయం దెబ్బ తినడంతో సర్వీసులను నిలిపేసి లాక్ డౌన్ ప్రకటించారు.

కాగా.. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు బ్యాంకాక్ లో ప్రకంపనలు సంభవించాయి. ఆ సమయంలో పలు భవనాల్లో అలారం మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీయడం కనిపించింది. మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కి.మీ. దూరంలో 10 కి.మీ. లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ సమయంలో థాయిలాండ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మధ్యాహ్నం సెషన్ కు అన్ని వాణిజ్య కార్యకలాపాలను నిలిపేసింది. ఈ సందర్భంగా... భూకంపం తర్వాత థాయిలాండ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అన్ని వాణిజ్య కార్యకలాపాలను వెంటనే నిలిపివేసినట్లు బోర్స్ ఆపరేటర్ తన వెబ్ సైట్ లో తెలిపారు. స్పందించిన ప్రధాని నరేంద్ర మోడీ!:ఇలా మయన్మార్, థాయిలాండ్ దేశాలను వరుస భూకంపాలు వణికించిన నేపథ్యంలో.. భారత ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందులో భాగంగా.. అక్కడ పరిస్థితులపై ఆందోళనగా ఉందని.. వారికి అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని.. అక్కడి ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తెలిపారు.

# వీర్రాజు దూకుడు.. పదవి కోసం పాట్లు



**అమరావతి:**ఏపీ బీజేపీ చీఫ్ పదవిని వచ్చే నెలలో మార్పు చేయనున్నట్టు భారీ ఎత్తున ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ బీజేపీ చీఫ్గా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి.. త్వరలోనే రిటైర్ కానున్నారు. ప్రస్తుతం రాజమండ్రి ఎంపీగా ఉన్న ఆమె.. పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నా.. అంతర్గత చిచ్చులను మాత్రం ఆమె పరిష్క రించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో మార్పు దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. దీంతో సదరు పదవికి డిమాండ్ పెరిగింది. ఏపీ బీజేపీ చీఫ్ పదవిని దక్కించుకునేందుకు ముగ్గురు నుంచి నలుగురు కీలక నాయకులు పోటీ పడుతున్నారు. వీరిలో ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉన్న మాధవ్, సోము వీర్రాజులు మరింత గట్టిగా తలపడుతున్నారు. సోము వీర్రాజు ఢిల్లీ కేంద్రంగా చక్రం తిప్పుతున్న విషయం కొన్నాళ్లుగా చర్చకు వస్తోంది. ఆయన ఇటీవల ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. ఇది కూడా ఢిల్లీ పెద్దలు తీసుకున్న నిర్ణయమే. వాస్తవానికి పాకాల సత్యనారాయణ(బలిజ సామాజిక వర్గం)కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలని పురందేశ్వరి ప్రతిపాదించారు. కానీ.. ఆయనను తోసిపుచ్చి సోము వీర్రాజు ముందుకు వచ్చారు. ఆయనకు ఢిల్లీలో ఉన్న పరిచయాలు.. ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం వంటివి కలిసి వచ్చాయి. ఫలితంగా ఎంత మంది బరిలో ఉన్నా.. ఎంత పరిచయాలు ఉన్నా.. సోము ముందు నిలవలేక పోయారు. ఇక, ఇప్పుడు కూడా.. అదే బాటలో సోము వీర్రాజు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా గురువారం ఆయన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలతో కూడా భేటీ అయ్యారు. తన మనసులో మాటలను కూడా చెప్పేశారు. ఇక, బీజేపీ పెద్దలు, ఆర్ ఎస్ ఎస్ ముఖ్యులతోనూ సోము భేటీ కానున్నారు. ఇది కూడా పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో సోము ను కాదని.. మరొకరికి ఈ చీఫ్ పదవిని ఇచ్చే అవకాశం ఎంత వరకు ఉంటుందన్నది ప్రశ్న. పైగా.. ప్రస్తుతం వైసీపీని ఢీ అంటే ఢీ అనేలా ఎదుర్కొనడం కంటే కూడా.. వచ్చే ఎన్నికల నాటికి..

ఆ పార్టీ ఓటు బ్యాం కును తనవైపు తిప్పుకొనే వ్యూహం దిశగానే బీజేపీ పనిచేయాల్సి ఉంటుంది. ఇది ప్రస్తుతం ఉన్నవారిలో సోము కే సాధ్య మవుతుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నే సోముకు కేంద్రంలోని పెద్దలు జైకొట్టి చీఫ్ పదవిని కట్టబెట్టే అవకాశం ఉందనిసమచారం.

# మరో పరువు హత్య కూతురిని ప్రేమించాడని పుట్టినరోజు నాడే నరికి చంపిన త్రండి

**పెద్దపల్లి జిల్లా :**తెలంగాణ రాష్ట్రంలో పరువు హత్యలు ఆగడం లేదు. తాజాగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో మరో దారుణం చోటు చేసుకుంది. వేర్వేరు కులాలకు చెందిన ప్రేమ జంటను విడదీయడానికి ప్రయత్నించిన యువతి తండ్రి, ప్రియుడిని దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ముప్పిరి తోట గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ యువతిని కొంతకాలంగా ప్రేమిస్తున్నాడు. అయితే వీరిద్దరి కులాలు వేరు కావడంతో యువతి తండ్రి ఈ ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించాడు. తన కూతురితో మాట్లాడవద్దని సాయికుమార్‌ను హెచ్చరించాడు. అయినప్పటికీ, సాయికుమార్ – ఆ యువతి తమ ప్రేమను కొనసాగించారు. దీంతో ఆగ్రహించిన యువతి తండ్రి, వారి సంబంధాన్ని శాశ్వతంగా ముగించాలని నిర్ణయించుకున్నాడు. గురువారం రాత్రి సుమారు పది గంటల సమయంలో సాయికుమార్ తన స్నేహితులతో కలిసి



వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద తన బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసుకుంటున్నాడు. అప్పుడు యువతి తండ్రి గొడ్డలితో అక్కడికి ఒక్కసారిగా దూసుకొచ్చాడు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా సాయికుమార్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్‌ను వెంటనే అతని స్నేహితులు – కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, గాయాలు తీవ్రంగా ఉండటంతో చికిత్స పొందుతూ సాయికుమార్ మృతి చెందాడు. ఈ హత్య మరింత విషాదకరమైన విషయం ఏమిటంటే, గురువారం సాయికుమార్ పుట్టినరోజు. ఆనందంగా గడపాల్సిన రోజున ఓ తండ్రి క్రూరత్వానికి బలైపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో ముప్పిరి తోట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువకుడి మృతితో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఈ ఘటన ప్రేమ వివాహాలపై సొంత కుటుంబ సభ్యులే అడ్డుపడుతున్న తీరుకు మరో నిదర్శనంగా నిలిచింది. కులం , పరువు కోసం ప్రాణాలు బలిగొంటున్న వైనానికి ఎప్పుడు తెరపడుతుందో వేచి చూడాలి.

# హీటెక్కిన 'రాప్తాడు'.. పరిటాల ఫ్యామిలీపై తోపుదుర్తి ఫైర్



**అమరావతి:**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రామగిరి ఎంపిపి ఎన్నికల సందర్భంగా పరిటాల కుటుంబం అనుసరించిన తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరిటాల కుటుంబం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని ఆయన గురువారం జరిగిన పరిణామాలను ఉటంకిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.., రామగిరి ఎంపిపి స్థానం మహిళలకు రిజర్వ్ అయింది. మొత్తం 9 మంది ఎంపిటిసి సభ్యుల్లో 8 మంది వైసిపికి చెందినవారు ఉన్నారు. టిడిపికి కనీసం పోటీ చేయడానికి మహిళా ఎంపిటిసి సభ్యురాలు కూడా లేరు. అయినప్పటికీ, పరిటాల కుటుంబం దాదాపు వెయ్యి మంది గూండాలను ఎంపిడిఓ కార్యాలయం చుట్టూ మోహరించిందని ఆయన ఆరోపించారు. ఎస్పీ, డీఎస్పీ శాంతిభద్రతలను నియంత్రించడానికి ప్రయత్నించినప్పటికీ, స్థానిక ఎస్ఐ సుధాకర్‌యాదవ్ టిడిపి గూండాలను వెంటబెట్టుకుని అరాచకాలు సృష్టించారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. వైసిపికి చెందిన ఎంపిటిసి సభ్యులను బెదిరించారని, వారిని బలవంతంగా కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని ఆయన తెలిపారు. చివరకు పేరూరు-2కు చెందిన వైసిపి ఎంపిటిసి సభ్యురాలు భారతిని బలవంతంగా ఎత్తుకెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోరం లేకపోవడంతో ఎన్నికల సమావేశం వాయిదా పడింది. హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తుతో తమ సభ్యులను తీసుకెళ్తున్నప్పటికీ, సమావేశం వాయిదా పడిందని తెలిసినా వారిని తమకు అప్పగించలేదని ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. పెనుకొండ ఎంఆర్ఓ కార్యాలయం వద్దకు తీసుకెళ్లి స్టేట్‌మెంట్ రికార్డ్ చేయాలంటూ ఒక నాటకం ఆడారని ఆయన దుయ్యబట్టారు. దాదాపు రెండు గంటలపాటు తమ సభ్యులను అక్కడక్కడా తిప్పుతూ సమయం వృథా చేశారని ఆయన ఆరోపించారు. టిడిపి గూండాలు, రౌడీషీటర్లతో కలిసి ఎస్ఐ సుధాకర్‌యాదవ్ అక్కడికి వచ్చి తమ సభ్యులను బెదిరించారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. "మీరెందుకు వైసిపికి ఓటేస్తున్నారు? మీకు బుద్ధి లేదా? మా వెంట రావాలి" అంటూ వారిని బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తోందని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో పరిటాల కుటుంబం తప్పకుండా మూల్యం చెల్లించుకుంటుందని ఆయన హెచ్చరించారు. "పరిటాల గుండాల్లారా ఖబడ్దార్. మీ అంతు తేల్చేదాకా వదిలిపెట్టను. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్ ఇ ందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయం విమర్శించారు.

## వైసీపీ నేతల ఒంటరి పోరాటం.. ఎందుకిలా



**హైదరాబాద్:**వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజనీ వ్యవహారం.. వైసీపీలో చర్చకు దారితీసింది. ఒక్క వైసీపీలోనే కా దు.. రాజకీయ వర్గాల్లోనూ ఈ వ్యవ హారం ఆసక్తిగా మారింది. ఒక కాకికి దెబ్బ తగిలితే.. మరికొన్ని కాకులు వచ్చి యాగీ చే స్తాయి. అలాంటిది సొంత పార్టీలోనే రజనీకి ఇప్పుడు మద్దతు లేకుండా పోయింది. వాస్తవానికి రాజకీయ పార్టీల్లో నాయకుల మధ్య విభేదాలు ఉన్నా.. ఒక నాయకుడికి అవమానం జరిగినా.. ఇబ్బంది వచ్చినా.. ఇతర నాయకులు ముందుకు వస్తారు. గతంలో టీడీపీ నేతలు అరెస్టయినప్పుడు.. కేసులు ఎదుర్కొన్నప్పుడు.. ఆ పార్టీలోని నాయకులు ముందుకు వచ్చారు. ధర్నాలు నిరసనలతో రాష్ట్రంలో ఉద్యమాలు నిర్మించారు. వైసీపీకి ఎదురు తిరిగి.. అందరూ ఏకతాటిపైకి వచ్చారు. ఫలితంగా పార్టీ బలం ఏంటో అప్పట్లో తెలిసింది. అంతేకాదు.. పార్టీలో ఐక్యతను కూడా అందరికీ తెలిసేలా చేసింది. కానీ, ఇప్పుడు వైసీపీలో లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి విడదల రజనీ విషయంలోను, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలోనూ ఒంటరిపోరాటమే కనిపిస్తోంది.

వారిద్దరే కాదు.. బోరుగడ్డ అనిల్‌కుమార్ కావొచ్చు.. నందిగం సురేష్ కావొచ్చు.. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కావొచ్చు.. ఇలా అనేక మంది నాయకులు తమపై కేసులు నమోదైనా.. పార్టీ నుంచి ఇతర నాయకుల నుంచి మద్దతును కూడగట్ట లేకపోతున్నారు. వారి తరఫున వాయిస్ వినిపించేందుకు, వారి తరఫున బలమైన గళం వినిపించేందుకు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. కేవలం పార్టీ అధినేత జగన్ మాత్రమే ఒకటి రెండు సార్లు వారిని పరామర్శిస్తున్నారు. ఈ తరహా వ్యవహారం.. వైసీపీని ఇరకాటంలో పడేస్తోంది. అంతేకాదు.. సదరు నేతలకు దన్నులేని వ్యవహారం.. కూడా చర్చకు వస్తోంది. గతంలో వారు వ్యవహరించిన తీరు, ప్రస్తుతం వారిపై వచ్చిన ఆరోపణల తీరును కూడా అవి తేటతెల్లం చేస్తున్నాయి. అంతేకాదు.. వారి విషయంలో సానుభూతి కొరవడడం కూడా.. పార్టీ విషయంలో మైనస్ అవుతోంది. ఇప్పటికైనా పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేదాలను కట్టడి చేసి అందరూ ఐక్యంగా ముందుకు సాగేలా జగన్ వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మరి ఏం చేస్తారో చూడాలి.

## షాకింగ్ అప్ డేట్ ఒక్క సిరంజి.. 9 మంది జీవితాలకు షాకిచ్చింది

**కేరళ :**ఒక సిరంజితో 10 మందికి హెచ్.ఐ.వీ. పాజిటివ్ వచ్చిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన కేరళలోని మలప్పురం జిల్లాలోని వాలంచేరి ముని స్పాలిటీ ప్రాంతంలో జరిగింది. ఈ విష యాన్ని ఆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధి కారులు నిర్ధారించారు. ఇలా హెచ్.ఐ.వీ.సోకిన వారు డ్రగ్స్ తీసుకునేవారని అధికారులు గుర్తించినట్లు చెబుతున్నారు.




అవును... ఒకేసారి 10 మందికి హెచ్.ఐ.వీ. పాజిటివ్ ఉన్నట్లు తేలిన విషయం కేరళలో వెలుగు చూసింది. ఆ పది మంది వ్యక్తులూ ఒకే సూదితో ఇంజెక్షన్ తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పదిమందిలో ఏడుగురు కేరళ వాసులు కాగా.. మరో ముగ్గురు వివిధ రాష్ట్రాలకు చెందినవారని వైద్యారోగ్య శాఖ దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేపథ్యంలో అధికారులు ప్రాథమిక దర్యాప్తు నిర్వహించిన అనంతరం.. ఈ హెచ్.ఐ.వీ. సోకిన వారంతా డ్రగ్స్ కు బానిసలయ్యారని ఆరోగ్య శాఖ వెల్లడించింది. వాస్తవానికి ఈ 10మందిలో ఒకరికి ఎయిడ్స్ సోకగా.. అతడు ఉపయోగించిన సిరంజిని మరో 9 మంది డ్రగ్స్ తీసుకునేందుకు ఉపయోగించారని, అందుకే వారికీ సోకిందని అధికారులు వెల్లడించారు.

ఇలా ఎయిడ్స్ సోకినవారిలో ముగ్గురు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులని ఆరోగ్య శాఖ అధికారులు నిర్ధారించారు. మరోపక్క హెచ్.ఐ.వీ. పాజిటివ్ వచ్చిన 10 మందినీ కేరళ వైద్య శాఖ అధికారులు తమ పర్యవేక్షణలో ఉంచారు. ఇదే సమయంలో.. అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మలప్పురం జిల్లా వైద్యాధికారి కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా.. డ్రగ్స్ తీసుకునేవారిలో హెచ్.ఐ.వీ. సంక్రమణ పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇదే సమయంలో... హెచ్.ఐ.వీ. సోకిన 10 మంది డ్రగ్స్ కు బానిసలవ్వడంతో.. వారి కుటుంబ సభ్యులకు కూడా ఇది వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు.

## బిగ్ బ్రేకింగ్ 7.7 తీవ్రతతో భారీ భూకంపం



**బ్యాంకాక్ :**శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. ఈ మేరకు మయన్మార్ లో ఈ భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూ.ఎస్.జీ.ఎస్.) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా.. పొరుగున ఉన్న థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో తీవ్ర ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అవును... మయన్మార్ లో 7.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతున్న మయన్మార్ లో తాజా భూకంపం భారీ నష్టాన్ని మిగిల్చే అవకాశం ఉందని అంటున్నారు. ఈ సమయంలో.. ఈ భారీ భుకంప తీవ్రత వల్ల మయన్మార్ లోని మండలేలోని ఐకానిక్ అవా వంతెన కూలిపోయింది. ఇది ఇరావడీ నదిపై నిర్మించబడింది! దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. ఇదే సమయంలో.. మయన్మార్ లో అనేక భవనాలు కూడా నేలమట్టమయ్యాయని తెలుస్తోంది. ఇదే సమయంలో... బ్యాంకాక్ లోనూ బలమైన భూ ప్రకంపనలు సంభవించాయి. ఇక్కడ భూకంప తీవ్రత 7.3 నమోదైంది. ఇక్కడ సుమారు 17 మిలియన్లకు పైగా ప్రజలు నివసిస్తుండగా.. వీరిలో చాలా మంది ఎత్తైన అపార్ట్ మెంట్స్ లోనే నివసిస్తున్నారు. ఈ సమయంలో.. హొటళ్లు, ఎత్తైన భవనాల నుంచి జనాలో భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ నేపథ్యలో బ్యాంకాక్ లో కొన్ని మెట్రో, రైళ్ల సేవలు నిలిపివేయబడ్డాయని.. చైనాలోని యునాన్ ప్రావిన్స్ లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయని బీజింగ్ భూకంప సంస్థ తెలిపింది. ఈ సమయంలో... పరిస్థితిని సమీక్షించడానికి థాయ్ ప్రధాని పేంటోగ్టార్న్ షినవత్రా అత్యవస సమావేశం నిర్వహిస్తున్నారు!

## భారత్ కు అద్భుతమైన గుడ్ న్యూస్ చెప్పిన దుబాయ్

**దుబాయ్ :**తెలిసో తెలియకో తప్పులు చేసి విదేశాల్లో మగ్గుతున్న భారతీయులు పలు దేశాల్లోని జైళ్లలో ఉన్నారనే సంగతి తెలిసిందే! ప్రధనంగా బతుకుదెరువు కోసం గల్ఫ్ కంట్రీస్ కు వెళ్లినవారు, పొరపాటున పాక్ జలాల్లోకి వెళ్లిన మత్స్యకారులు ఆయ దేశాల్లోని జైళ్లలో మగ్గుతున్నారు. ఈ సమయంలో తమ కారాగారాల్లో మగ్గుతున్న ఖైదీలకు యూఏఈ అధ్యక్షుడు క్షమాభిక్ష



మంజూరు చేశారు. అవును... రంజాన్ సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్.. అక్కడి కారాగారాల్లో ఉన్న ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేశారు. ఇందులో భాగంగా.. 1518 మందికి క్షమాభిక్ష ప్రసాదించడంతో పాటు 1295 మంది ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. ఇలా విడుదలైన 1295 మంది ఖైదీల్లో 500 మందికి పైగా భారతీయులు ఉండటం గమనార్హం. ఈ విషయాన్ని దుబాయ్ అటార్నీ జనరల్ వెల్లడించారు. దీంతో... విడుదలవుతున్న వారి కుటుంబాలు సంబరాలు చేసుకుంటున్నాయని అంటున్నారు. మరోవైపు.. ఈ చర్య భారత్ – యూఏఈ మధ్య బలమైన సంబంధాలను తెలియజేస్తోందని తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన దుబాయ్ అటార్నీ జనరల్ ఛాన్సల్ ఇస్సా అల్ హుమైదాన్... దుబాయ్ జైళ్లలో మగ్గుతున్న ఖైదీలకు యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ ముక్తూమ్ మంజూరుచేసిన క్షమాభిక్ష వర్తిస్తుందని.. దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్, స్థానిక పోలీసుల తెలిపారు.

# పిఠాపురంలో వర్మను పోటీ చేయమంటున్న ఓటర్లు



**పిఠాపురం:**ఏపీ రాజకీయాల్లో.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యంత హాట్ టాపిక్ గా నిలిచిన నియోజకవర్గాల్లో పిఠాపురం ఒకటనే సంగతి తెలిసిందే. ఇక్కడ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ఉండగా.. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు. ఈ క్రమంలో అక్కడ నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేసి విజయం సాధించారు.ఇప్పుడు ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్.. ఏపీకి ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాడు ఆ సమయంలో... ఎమ్మెల్యే టిక్కెట్ పవన్ కోసం త్యాగం చేసినందుకు.. వర్మను ఎమ్మెల్సీ చేసి, మండలికి పంపుతానని.. తనకు అవకాశం ఉంటే.. ఇంకా ఎక్కువ చేయాలని ఉందని చంద్రబాబు చెప్పిన పరిస్థితి! అయితే.. ఇటీవల ఎమ్మెల్సీగా వర్మకు అవకాశం దక్కలేదు.మరోపక్క... ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలో.. పవన్ కల్యాణ్ గెలుపులో ఎవరైనా తన పాత్ర ఉందని భావిస్తే అది వాళ్ల "ఖర్మ" అని నాగబాబు వ్యాఖ్యానించడంతో.. ఆ వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారాయి. ఈ సమయంలో పిఠాపురంలో రాజకీయ వాతావరణం వేడెక్కిందనే గుసగుసలు రాజకీయ వర్గాల్లో వినిపించాయి.ఇందులో భాగంగా... ఎమ్మెల్సీ దక్కకపోవడంపైనా, ఇటీవల నాగబాబు చేసిన వ్యాఖ్యలపైనా వర్మ అభిమానులు కాస్త అసహనంగా ఉన్నారనే చర్చలు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వీడియో తెరపైకి వచ్చింది. ఈ వీడియోలో పిఠాపురంలోని స్థానిక మహిళ ఒకరు... వచ్చే ఎన్నికలో పోటీ చేయమని వర్మను కోరుతున్నారు.అవును... వచ్చే ఎన్నికల్లో మీరైనా నిలబడండి.. అని ఆ మహిళ వర్మను కోరారు. ఈ సమయంలో "నిలబడతాను" అని ఆమెతో వర్మ నవ్వుతూ సమాధానం చెప్పారు. అనంతరం... జగ్గయ్య చెరువు బాగుపడటం లేదు అని సదరు మహిళ చెప్పగా.. అభివాదం చేసుకుంటూ వర్మ ముందుకు కదిలారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట దర్శనమిచ్చింది.దీంతో... ఈ వీడియోపై ఆసక్తికర చర్చ మొదలైంది. "పిఠాపురంలో వచ్చే ఎన్నికల్లో వర్మ నీ నిల్చోమంటున్న పిఠాపురం ఓటర్లు" అనే క్యాప్షన్ తో ఈ వీడియో హల్ చల్ చేస్తోంది. అయితే... ఈ వీడియోను వైసీపీకి సంబంధించిన 'ఎక్స్' అకౌంట్ లో పోస్ట్ చేయడం గమనార్హం!కాగా... గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసి సుమారు 65% ఓట్లు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో... సమీప వైసీపీ మెజారిటీతో గెలిచారు

# భారత్ లోకి ఇక నో ఎంట్రీ కొత్త ఇమ్మిగ్రేషన్ విదేశీయుల బిల్లులో కీలక అంశాలివీ



**అమెరికా:**ఓవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలస విధానాలపై కఠినమైన నిబం ధనలు విధిస్తున్నారు. ప్రత్యేక విమానాలు, బలవంతపు చర్యల ద్వారా యునైటెడ్ స్టేట్స్ నుండి వలసదారులను వెళ్లగొడుతున్నారు. మరోవైపు భారతదేశం కూడా ఇదే విధమైన చర్యలకు ఉపక్రమించడం చర్చనీ యాంశ మైంది. కేంద్ర హోం మంత్రి అమీర్ షా ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్ - ఫారినర్స్ బిల్లు 2025 ఆమోదం పొం దింది.ఇది భారతదేశంలో ఇమ్మిగ్రేషన్ విధానాన్ని క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించిన ఒక కొత్త బిల్లు. వీసా జారీ , దేశంలోకి ప్రవేశ ప్రక్రియలను పర్యవేక్షించడానికి ఒక బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌ను ఏర్పాటు చేయడానికి కూడా ఇది సహాయపడుతుంది. ఇకపై విదేశీ యులను ఆరు వర్గాలుగా వర్గీకరిస్తారు. పర్యాటకులు, విద్యార్థులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, వ్యాపార సందర్శకులు, శరణా ర్థులు, అక్రమ వలసదారులుగా పేర్కొం టున్నారు.ఇప్పటి నుండి భారతదేశంలోకి ప్రవేశించే ఎవరైనా ముందుగా వీసా పొం దాలి. సరైన పత్రాలతో రావాలి. ఎవరైనా దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే వారికి రూ. 5 లక్షల వరకు జరిమానా విధించబ డుతుంది. 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుంది.అలాగే నకిలీ వీసా లేదా పాస్‌పోర్ట్‌తో పట్టుబడిన ఎవ రికైనా ?10,00,000 జరిమానా విధిం చబ డుతుంది. వారు 7 సంవత్సరాల వరకు జైలు శిక్షను ఎదుర్కోవలసి ఉంటుంది.

ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. త్వరలో రాజ్యసభలో న్యాయపరమైన పరిశీలన కోసం వేచి ఉంది. అది పూర్తయిన తర్వాత అది ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపిస్తారు. ఇది సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియ, ఇది ఎప్పుడు అమలులోకి వస్తుందనే దానిపై ఖచ్చితమైన కాలపరిమితి లేదు.- కొత్త బిల్లు యొక్క ముఖ్య అంశాలు:ఇమ్మిగ్రేషన్ విధా నాన్ని క్రమబద్ధీకరించడం: ఈ బిల్లు భారత దేశంలోకి వచ్చే .. వెళ్లే వ్యక్తుల ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి ప్రయత్ని స్తుంది.బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ఏర్పాటు: వీసా జారీ ప్రవేశ ప్రక్రియలను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయడం ఈ బిల్లు యొక్క ముఖ్య లక్ష్యం. ఇది వ్యవస్థను మరింత సమర్థవంతంగా మరియు పారదర్శకంగా చేస్తుంది.విదేశీయుల వర్గీక రణ: విదేశీయులను ఆరు వేర్వేరు వర్గాలుగా విభజించడం వలన వారి రాకపోకలను నిబం ధనలను నిర్వహించడం సులభమవుతుంది. ఈ వర్గీకరణ విధానం ప్రభుత్వానికి వివిధ రకాల సందర్శకులపై స్పష్టమైన అవగాహన కలిగిస్తుంది.ముందస్తు వీసా - సరైన పత్రాలు తప్పనిసరి: ఇకపై భారతదేశంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ముందుగా వీసా పొందాలి. ప్రయాణానికి అవసరమైన అన్ని సరైన పత్రాలను కలిగి ఉండాలి. ఇది దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించే వారి సంఖ్యను తగ్గించడానికి సహాయప డుతుంది. అక్రమ ప్రవేశానికి కఠిన శిక్షలు: చట్టవి రుద్ధంగా దేశంలోకి ప్రవేశించే వారికి భారీ జరిమానా.. జైలు శిక్ష విధించడం ద్వారా అక్రమ వలసలను నిరుత్సా హపరచ వచ్చు.నకిలీ పత్రాలపై మరింత కఠినమైన చర్యలు: నకిలీ వీసాలు లేదా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించే వారిపై భారీ జరిమానాలు.. ఎక్కువ జైలు శిక్షలు విధించడం వలన మోసపూరిత కార్యకలాపాలను అరికట్టవచ్చు. ఇది దేశ భద్రతను కాపాడటానికి సహాయపడుతుంది.లోక్‌సభలో ఆమోదం పొందిన తరువాత, ఈ బిల్లు ఇప్పుడు రాజ్య సభలో న్యాయపరమైన పరిశీలన కోసం వెళు తుంది. రాజ్యసభలో కూడా ఆమోదం పొందిన తర్వాత, అది రాష్ట్రపతి ఆమోదం కోసం పంపబడుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత మాత్రమే ఈ బిల్లు చట్టంగా మారుతుంది.. తర్వాత అమలులోకి వస్తుంది. ఈ ప్రక్రియ కొంత సమయం పట్టవచ్చు. ఇది ఎప్పుడు పూర్తవుతుందనే దానిపై ఖచ్చితమైన సమయం చెప్పడం కష్టం.మొత్తానికి ఈ కొత్త ఇమ్మిగ్రేషన్ - విదేశీయుల బిల్లు భారత దేశంలో ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మరింత కఠిన తరం చేయడానికి.. క్రమబద్ధీ కరించ డానికి ఒక ముఖ్యమైన అడుగు. ఇది దేశ భద్రతను.. చట్టబద్ధమైన ప్రయాణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించబడింది.

# ఎంజాయిబుల్ ఎడ్యుకేషన్... లోకేష్ 'నో బ్యాగ్ డే' కీలక లక్ష్యాలివే

**అమరావతి:**బరువైన బ్యాగులు.. బ్యాగుల నిండా పుస్తకాలు.. చూసేవారికి వెళ్తోంది చదువుకోవడానికేనా అనే సందేహాలు.. ర్యాంకుల వేటలో ఈ పుస్తకాల మోతతో.. మస్తిష్కానికి పుస్తకం తప్ప మరో ఆలోచన లేని పరిస్థితులు.. దీంతో బాల్యం అంటే పుస్తకాలు, మార్కులు తప్ప మరొకటి లేకుండా గడిచిపోతున్న వ్యవహారాలు.. ఈ సమయంలోనే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు.



బాల్యం అంటే.. కేవలం పుస్తకాల మోత మాత్రమే కాదని.. ఆ మోతలకు, రొటీన్ ఆలోచనలకు స్వస్తి పలికేలా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు బ్యాగుల మోత తప్పించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే... నో బ్యాగ్ డే అమలు చేస్తోన్నారు. దీనివల్ల... నెలలో ఒక్క రోజైనా బ్యాగు లేకుండా స్కూలుకు వెళ్లి.. సరికొత్త విషయాలపై అవగాహన, ఆసక్తికి పెంచుకునేలా చేస్తున్నారు.ఈ క్రమంలోనే ప్రతి నెలా మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తున్నారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. నెలలో ఒక రోజు కాదు.. వారంలో ఒకరోజు కచ్చితంగా కేవలం పాఠ్యపుస్తకాల చదువులు మాత్రమే కాకుండా.. ఎన్నో విషయాలపై విద్యార్థి దశలో అవగాహన, ఆసక్తి పెంచుకునేలా ఆలోచన చేశారు. ఈ విషయాన్ని ఇటీవల ఎక్స్ లో వెల్లడించారు.ఇందులో భాగంగా... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటివరకు మూడో శనివారం మాత్రమే ఉన్న నో బ్యాగ్ డేని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలుచేస్తామని.. ఆ రోజు విద్యార్థులకు క్విజ్ లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.మరోవైపు... పాఠశాల విద్యలో సమగ్ర సంస్కరణలతో లోకేష్ దూసుకుపోతున్నారనే చర్చ వినిపిస్తోంది. ఈ రకమైన చొరవ విద్యార్థులను స్కిల్ టెస్ట్, స్పోకెన్ ఇంగ్లిష్, స్పెల్ బీ పోటీలు, వృత్తి విద్య, లలిత కళలు, ప్రదర్శన కళలు, మార్క్ పార్లమెంట్ సెక్షన్స్ మొదలైనవాటికి అవసరమైన నైపుణ్యాలతో సన్నంధం చేయడం ఏపీ విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. నో బ్యాగ్ డే నాడు ఇవన్నీ అమలుచేయనుంది.ఇదే సమయంలో... పాఠాంశాల్లో వృత్తి విద్యను చేర్చడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థులకు వివిధ చేతిపనులలో ఆచరణాత్మక అనుభవం లభిస్తుంది. అదేవిధంగా.. ప్రత్యేక విద్యావేత్తలు, కెరీర్ మానసిక ఆరోగ్య సలహాదారులు సామాజిక పరస్పర చర్య, నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించిన పలు వినోద ఆటలతో కార్యకాలాపాలను నిర్వహిస్తారు.

అదేవిధంగా... కేవలం విద్య మాత్రమే కాదు, ప్రతీ విద్యార్థికి నైతిక విలువలు కూడా నేర్పించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మార్గదర్శకాలను అనుసరించి విలువ ఆధారిత విద్యాసెషన్స్ వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తాయి. ఇవి వారికెంతగానో ఉపయోగపడతాయి.వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలు ఏకపక్ష విధానాల కారణంగా.. లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తప్పుకున్న పరిస్థితి. వీటికి సంబంధించిన గణాంకాలు ఇప్పటికే లోకేష్ ఏపీ అసెంబ్లీలో వెల్లడించారు! ఈ క్రమంలో... వరుసగా రెండు నుంచి మూడు నెలలు విద్యార్థులు గైర్హాజరైతే.. వారి వివరాలను డ్రాప్ బాక్స్ లో ఉంచారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,94,863 మంది విద్యార్థుల పేర్లను ఈ డ్రాప్ బాక్స్ లో నమోదు చేశారు. అయితే.. 10వ తరగతి ఫెయిల్, ఐటీఐ, పాలిటెక్నిక్ లలో ఉన్న విద్యార్థులను మినహాయించి గత విద్యా సంవత్సరంలో డ్రాప్ అవుట్ అయినవారి సంఖ్య 4,85,662గా తేలింది. ఇదే సమయంలో ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ డ్రాప్ అవుట్స్ కి కారణం అని తేలింది.'అమ్మ ఒడి' అమలు చేశామని, సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా చేశామని చెప్పే గత ప్రభుత్వ హయాంలో 1,75,254 మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా డ్రాప్ అవుట్ అయ్యారనే లెక్కలు చెబుతున్నాయి! ఈ క్రమంలో... తాజా పరిశోధనల్లో 6,178 మంది విద్యార్థులు మరణించినప్పటికీ వారి పేర్లు డ్రాప్ బాక్స్ లోనే ఉన్నాయని చెబుతున్నారు.

ఇదే సమయంలో... తల్లితండ్రులు వలసల కారణం 82,103 మంది, అనాథలకు సరైన ఆశ్రయం లేక 1,632 మంది వారి విద్యను కొనసాగించలేకపోయారు. దీనికితోడు సమీపంలో పాఠశాలలు లేకపోవడం, తగినంత రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల 44,818 మంది విద్యార్థులు చదువు మానేశారు.ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ నో బ్యాగ్ డే కి.. విద్యా అభివృద్ధితో పాటు ప్రతీ వారం విద్యార్థులకు సంతృప్తికరమైన, ఆకర్షణీయమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా చేసుకుంది. అయితే... ఇది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులతో లోకేష్ ముందుకు రాబోతున్నారని తెలుస్తోంది.ఈ వేగవంతమైన సాంకేతిక పోటీ ప్రపంచంలో.. విద్యార్థుల భవిష్యత్తును అద్భుతంగా రూపొందించడానికి ఏపీ విద్యాశాఖ మంత్రి అపూరుపమైన కృషిని, సమయాన్ని అంకితం చేస్తున్నారనే చెప్పాలి.

# బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేశారా



**హైదరాబాద్:**ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, ఇన్ ఫ్లుయెన్సర్ లపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. ఇదే సమయంలో.. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా ఎంట్రీ ఇచ్చిన పరిస్థితి. ఈ నేపథ్యంలో.. ఈ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ఏపీ సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.అవును... ఇటీవల దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోన్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టిసారించిందని తెలుస్తోంది. ఇందులో భాగంగా... బెట్టింగ్ యాప్స్ ను డౌన్ లోడ్ చేసుకోకుండా నిషేధించేందుకు ఐటీ శాఖ ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను తయారు చేయిస్తోంది. దీంతో... బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేసుకుంటే.. ఫోన్ బ్లాక్ అయ్యే పరిస్థితిలో కౌంటర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది!ఇందులో భాగంగా.. సైబర్ విభాగం ద్వారా లభించిన బెట్టింగ్ యాప్ డౌన్ లోడ్ చేసుకున్న మొబైల్ సమాచారం ఆధారంగా సదరు ఫోన్ ను బ్లాక్ చేసేందుకు సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఈ సాఫ్ట్ వేర్ పూర్తవ్వగానే.. అది హోంశాఖకు అందిస్తుందని.. దీని సహాయంలో డిపార్ట్ మెంట్ రంగంలోకి దిగుతుందని అంటున్నారు.మరోపక్క బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై తెలంగా ముఖ్యమంత్రి రేవంత్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఈ వ్యవహారంపై సిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు రేవంత్ వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. ఆన్ లైన్ గేమ్స్ ను ప్రోత్సహించినా, ప్రకటనలు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బలవంత రాజకీయాలు.. జంపింగులతో ప్రయోగాలు



**హైదరాబాద్:**రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో కూటమి పార్టీలు పాగా వేస్తున్నాయి. అయితే.. ఈ క్రమంలో సాగుతున్న బలవంతపు రాజకీయాలు భవిష్యత్తులో ఏమేరకు సక్సెస్ అవుతాయన్నది ప్రశ్న. మరో ఏడాది పాటు మాత్రమే ఉన్న స్థానిక సంస్థల్లో వైసీపీ నాయకులను ఎంపీపీలను, కౌన్సిలర్లను, కార్పొరేటర్లను కూడా.. కూటమి పార్టీలు తమవైపు తిప్పుకొంటున్నాయి. ఇది రాజకీయంగా ఇప్పటికిప్పుడు మంచిదే.ఎందుకంటే.. వైసీపీని తుత్తునియలు చేసేందుకు.. పార్టీ ప్రాభవాన్ని తగ్గించేందుకు ఇది దోహద పడుతుంది. అంతేకాదు.. ప్రస్తుతం స్థానికంలో పాగా వేసేందుకు కూడా.. ఇది దోహదపడుతుంది. కానీ.. భవిష్యత్తును తలుచుకుంటే మాత్రం కూటమి పార్టీలకు ఇది ఏమేరకు మేలు చేస్తుందన్నది ప్రశ్నగా మారింది. ఎందుకంటే.. ఓడినా.. గెలిచినా.. పార్టీలను అంటిపెట్టుకుని చాలా మంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.గత స్థానికంలో పోటీ చేసి ఓడిపోయిన నాయకులు ఉన్నారు. ఇప్పుడు వారి అభీష్టానికి వ్యతిరేకంగా వైసీపీ నాయకులను గుండుగుత్తగా మార్చేసి.. తమ కండువా కప్పేసి.. ఎంపీపీలను కైవసం చేసుకోవడంపై స్థానిక నాయకులు గుర్రుగా ఉన్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ పరిస్థితి ఏంటన్నది వారు ప్రశ్నిస్తున్న విషయం. అంతేకాదు.. స్థానికంగా రాజకీయాలు చేయాలంటే.. అంతో ఇంతో ఇమేజ్ సామాజిక వర్గాల మద్దతు చాలా అవసరం.ఇప్పుడు కూటమి పార్టీలు చేస్తున్న జంపింగు రాజకీయాలతో ఆయా వర్గాలు కూడా ఖిన్నులవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి తమకు అవకాశం దక్కదన్న భావన కూడా టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తల్లో ఎక్కువగానే కనిపిస్తోంది. ఇదిలావుంటే.. స్థానికంగా ఆధిపత్య పోరు విషయంలో ఇప్పటి వరకు ఒక పంథా ఉంటే.. ఇప్పుడు జంపింగుల కారణంగా.. తమకు ఇబ్బందేనని తమ్ముళ్లు వాపోతున్న పరిస్థితి కనిపిస్తోంది.సో.. ఎలా చూసుకున్నా.. ఇప్పటికిప్పుడు బాగానే ఉన్నా.. ఏడాది తర్వాత వచ్చే ఎన్నికలను చూస్తే.. ఇబ్బందులు తప్పవన్న సంకేతాలు.. క్షేత్రస్థాయిలో బలంగా కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని ఆయా పార్టీలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


# కునాల్ కామ్రాకు తాత్కాలిక బెయిల్



**చెన్నై:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే పై వివాదాస్పద వ్యాఖ్యల వీడియోపై స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా మద్రాసు హైకోర్టు ఏప్రిల్ 7వ తేదీ వరకూ తాత్కాలిక ముందస్తు బెయిల్ ఇచ్చింది. తన ప్రాణాలకు ముప్పు ఉన్నందున మహారాష్ట్ర కోర్టుకు వెళ్లడం లేదని తన పిటిషన్‌లో కామ్రా మద్రాసు హైకోర్టుకు తెలియజేశారు. దీంతో తమిళనాడు విల్లుపురం జిల్లాలోని వనూర్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వద్ద పూచీకత్తు సమర్పించాలనే షరతు మీద కామ్రాకు మద్రాసు హైకోర్టు తాత్కాలిక ముందస్తు బెయిలు మంజూరు చేసింది.ముంబై నుంచి 2021లో తాను తమిళనాడుకు వెళ్లిపోయానని, అప్పటి నుంచి ఆర్డినరీ రెసిడెంట్‌గా అక్కడ ఉన్నానని, ముంబై పోలీసులు అరెస్టు చేస్తారనే భయం తనకుందని కామ్రా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని జడ్జి ప్రస్తావిస్తూ, విల్లిపురం జిల్లాలో పిటిషనర్ (కామ్రా) ఉంటున్నారని, ఆయనపై రిజిస్టర్ అయిన ఆర్-2 ఫైల్ కేసు కింద పోలీసలు అరెస్టు చేస్తారని భయపడుతున్నారని అన్నారు.

కాగా, ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ కామ్రాకు మార్చి 31న ముంబై పోలీసులు సమ్లన్లు పంపారు. దీనికి ముందు కూడా ఆయనకు పోలీసులు సమన్లు పంపగా వారం రోజులు గడువు ఇవ్వాలని కామ్రా కోరారు. అయితే
అందుకు నిరాకరించిన పోలీసులు రెండోసారి సమన్లు పంపారు.

# తెలంగాణలోని ఈ జిల్లాలకు తీవ్రమైన ఎండల అలర్ట్



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఇక, రాగల నాలుగు రోజులపాటు ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.గత రెండు రోజుల నుంచి సాధారణ ఉష్ణోగ్రతలు నమోదుకాగా.. ఒక్కసారిగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే ఒక డిగ్రీ అధికంగా నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు ఉత్తర, దక్షిణ, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. ప్రస్తుతం ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.పశ్చిమ జిల్లాల్లో 36 డిగ్రీల నుంచి 40 వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లో సాధారణం కంటే ఒక డిగ్రీ అధికంగా నమోదవుతుందని పేర్కొంది. మార్చి నెలాఖరు నుంచి తెలంగాణలో వడగాల్పులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఇక, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండతీవ్రత ఎక్కువగానే ఉంటోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజుల నుంచి పలు ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం అత్యధికంగా నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో 41.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.నల్గొండ జిల్లాలో 20 ప్రాంతాల్లో ఆరెంజ్ హెచ్చరిక స్థాయిలో 41 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హన్మకొండలో చెడ్డీ గ్యాంగ్ కలకలం మారణాయుధాలతో చోరీలకు



**హన్మకొండ జిల్లా :**తెలంగాణా రాష్ట్రంలో చెడ్డీ గ్యాంగ్స్ దడ పుట్టిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పుడు హనుమకొండలో చెడ్డీ గ్యాంగ్ స్వైర విహారం చేస్తున్నారు. మారణాయుధాలతో తిరుగుతూ అర్ధరాత్రి దోపిడీకి పాల్పడు తున్నారు . నగర శివారు ప్రాంతాలను టా ర్గెట్ చేసుకొని చెడ్డీ గ్యాంగ్ దోపిడీలకు ప్రయత్నిస్తోందని ఇప్పుడు హన్మకొండ జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూడా ఈ నేపధ్యంలో పోలీసులు సూచిస్తున్నారు .ఓరుగల్లులో చెడ్డీ గ్యాంగ్స్ కలకలంఇంతకు ముందు హైదరాబాద్ లో మాత్రమే కనిపించిన చెడ్డీగ్యాంగ్స్ , ఇప్పుడు హన్మకొండ, వరంగల్ లలో కూడా కనిపించటం కలకలం రేపుతుంది. వారు చోరీలకు పాల్పడుతున్న క్రమంలో ఓరుగల్లు వాసుల్లో ఈ గ్యాంగ్ పై భయం పట్టుకుంది. చెడ్డీలు,తలపాగాలు ధరించి, మారణాయుధాలను చేత్తో పట్టుకొని, అర్ధరాత్రి రెండు గంటలు దాటిన తర్వాత పది మంది గ్యాంగ్ తో ఈ గ్యాంగ్లు దోపిడీకి తెగబడుతున్నారు.వీరు దోపిడీ చేసే సమయంలో అడ్డొస్తే ప్రాణాలు తీయడానికి అయినా వెనుకాడరు. ఎలాంటి ఇంటి తాళం అయినా సరే ఒకే ఒక రాడ్డుతో చాకచక్యంగా తెరవగల టెక్నిక్ చెడ్డీ గ్యాంగ్ సొంతం. అంతేకాదు ఎక్కడైనా దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నప్పుడు, పక్కాగా రెక్కీ వేసి మరీ చోరీలకు పాల్పడతారు. కనీసం 10 మంది సభ్యులు ఉండే ఈ గ్యాంగ్ లు సిసి టివి ఫుటేజ్ లో మాత్రమే కనిపించి, పట్టుబడకుండా తప్పించుకుంటారు.హన్మకొండలో ఒక వ్యక్తి ఇంట్లో చోరీ... సీసీ టీవీ కెమెరాలలో రికార్డ్తప్పించుకునే వ్యూహాన్ని కూడా ముందే సిద్ధం చేసుకొని దొంగతనాలకు దిగుతారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలలో ఉన్న ఇళ్లనే దోపిడీకి ఎంచుకుంటారు. ఇక తాజాగా హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో యూనివర్సిటీ ఫస్ట్ గేట్ ఎదురుగా ఉన్న బత్తిని వెంకటనారాయణ అనే వ్యక్తి ఇంట్లో చెడ్డీ గ్యాంగ్ చొరబడి 500 గ్రాముల రెండు వెండి నాణేలు ఎత్తుకెళ్లడంతో పాటు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు.అయితే సీసీ టీవీ కెమెరాలలో రికార్డ్ అయిన దృశ్యాలను బట్టి వారు చెడ్డీ గ్యాంగ్ గా పోలీసులు గుర్తించి అప్రమత్తం అయ్యారు. ఇక ఈ చెడ్డీ గ్యాంగ్ ముఠాను పట్టుకోవడానికి రంగంలోకి దిగిన పోలీసులు సిసి టివి ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నగరంలోని లాడ్జీలు, హెూటల్స్ లో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. నగర శివారులో నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న అనుమానం వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్తున్నారు.

## నేరుగా శ్రీవారి దర్శనం, శ్రీకాళహస్తి ఐఆర్ సీటీసీ స్పెషల్ ప్యాకేజీ




**హైదరాబాద్:**శ్రీవారి భక్తులకు అరుదైన అవకాశం. ముందస్తు బుకింగ్ లేకుండానే తిరుమలలో శ్రీవారి దర్శనం తో పాటుగా సమీపంలోని ప్రముఖ ఆలయాల సందర్శనకు వీలుగా కొత్త టూర్ ప్యాకేజీని బక్తుల కోసం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి తిరుమల కు ఈ ప్యాకేజీ మూడు రోజుల పాటు కొనసాగేలా ప్లాన్ చేసారు. కాళహస్తి, తిరుచానూరు అమ్మవారిని దర్శించుకునేలా టూర్ ప్యాకేజీ ఖరారు చేసారు. ఈ ప్యాకేజీ వివరాలను అధికారులు వెల్లడించారు.శ్రీవారి దర్శనంతిరుమల శ్రీవారి భక్తుల కోసం ఐఆర్?సీటీసీ స్పెషల్ ప్యాకేజీ ప్రకటించింది. "తిరుపతి బై వెంకటాద్రి ఎక్స్ప్రెస్" రైలు ప్యాకేజీ ద్వారా మొత్తం మూడు రాత్రులు, రెండు పగళ్లు ఈ యాత్ర కొనసాగేలా ప్లాన్ చేసారు. ఎలాంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండానే భక్తులు శ్రీవారి దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గురు, శుక్రవారాలు మినహా ప్రతి రోజూ ఈ ప్యాకేజీ బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. టూర్ లో తొలి రోజు ప్రత్యేక రైలు కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ (ట్రైన్ నెంబర్ 12797) రాత్రి 8:05 గంటలకు తిరుపతి బయల్దేరుతుంది. రాత్రంతా ప్రయాణించి తెల్లవారుజామున తిరుపతి చేరుకుంటారు.రెండో రోజులో భాగంగా ఉదయం 07:05 గంటలకు తిరుపతి చేరుకున్నాక హెూటల్కి తీసుకెళ్తా రు. చెకిన్, ఫ్రెషప్ అయిన తర్వాత తిరుచానూరు పద్మావతి ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం లోగా అమ్మవారిని దర్శించుకున్నాక శ్రీకాళహస్తికి వెళ్తారు. శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకుని తిరిగి తిరుపతికి వచ్చి హెూటల్లో రాత్రి బస ఉంటుంది. మూడో రోజు తెల్లవారు జామునే హెూటల్ నుంచి బయల్దేరి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాలి. ఉచిత దర్శనం క్యూలైన్ ద్వారా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్న తర్వాత తిరిగి తిరుపతిలోని హెూటల్కు చేరుకోవాలి. సాయంత్రం హెూటల్ చెకౌట్ చేసి తిరుపతి రైల్వే స్టేషన్కు చేరుకోవాల్సి ఉంటుంది.29న ప్రారంభంగంటలకు వెంకటాద్రి ఎక్స్ప్రెస్ ట్రైన్ (12798) ద్వారా తిరిగి హైదరాబాద్ బయల్దేరుతారు. ఇక, రాత్రంతా ప్రయాణం చేసి ఉదయం 06:20 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్కు చేరుకోవడంతో తిరుపతి టూర్ ముగుస్తుంది. కంఫర్ట్ క్లాస్ (3%ూజ%) సింగిల్ షేరింగ్ - రూ. 13,810, డబుల్ షేరిం గ్ - రూ. 10,720, ట్రిపుల్ షేరింగ్ - రూ. 8,940 గా ఖరారు చేసారు. స్లీపర్ క్లాస్ లో సింగిల్ షేరింగ్ - రూ. 12,030, డబుల్ షేరింగ్ - రూ. 8,940, ట్రిపుల్ షేరింగ్ - రూ. 7,170 గా ప్యాకేజీ ధరలు నిర్ధారించారు. ఈ టూర్ మార్చి 29వ తేదీన ప్రారంభం కానుంది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ డీఏ పెంపుకు కేబినెట్ ఆమోదం



**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోడీ గుడ్ న్యూస్ చెప్పారు. ఉద్యోగులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న డీఏ పెంపుకు ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు శాతం డిఏ పెంచుతూ కేబినెట్ ఇవాళ నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ మొత్తం 55 శాతానికి చేరినట్లయింది. కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర కేబినెట్ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ప్రయోజనం కలగబోతోంది. గతేడాది జూలైలో చివరి సారిగా కేంద్రం డీఏ పెంపు ప్రకటించింది. ఆ తర్వాత ఇప్పుడే డీఏను రెండు శాతం పెంచింది. దీంతో లక్షల సంఖ్యలో ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల డీఏను పెంచినట్లు కేంద్ర కేబినెట్ భేటీ అనంతరం మంత్రులు తెలిపారు.

వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరవు భత్యం (డీఏ)పెంపును అఖిల భారత వినియోగదారుల ధరల సూచీ డేటా ఆధారంగా నిర్ణయిస్తారు. ఏదైనా సవరణపై నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం గత ఆరు నెలల గణాంకాలను అంచనా వేస్తుంది. అయితే డీఏ పెంపుపై తుది నిర్ణయం మాత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగే కేబినెట్ సమావేశంలోనే నిర్ధారిస్తారు. వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతానికి డీఏ రూపంలో ఊరట దక్కినట్లయింది.

# భీమవరం ప్రజలకు గుడ్ న్యూస్




**భీమవరం:**ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునరాభివృద్ధి చేయడం ద్వారా ఒక పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. "అమృత్ భారత్ స్టేషన్ పథకం" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, దక్షిణ మధ్య రైల్వే సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 53 రైల్వే స్టేషన్లను రూ. 2,611 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలను ప్రయాణీకులకు అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి 2024 లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్కు గొప్ప విశిష్టత లభించింది.తిరుపతి మరియు నెల్లూరు రైల్వే స్టేషన్ల ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా చేపట్టబడ్డాయి మరియు పనులు వేగంగా జరుగుతున్నాయి, దీనితో పాటు, తిరుచానూరు రైల్వే స్టేషన్ను నిరంతరం పెరుగుతున్న యాత్రికుల రద్దీని తగ్గించడానికి క్రాసింగ్ స్టేషన్గా అభివృద్ధి చేస్తున్నారు మరియు రైలు వినియోగదారులు సౌకర్యవంతమైన మరియు అనుకూలమైన రైలు ప్రయాణాన్ని అందించేందుకు ప్రయాణీకులకు సకల సౌకర్యాల ఏర్పాటుతో స్టేషన్ను అప్గ్రేడ్ చేస్తున్నారు.విజయవాడ డివిజన్లోని భీమవరం టౌన్ (బి.వి.ఆర్.టి) రైల్వే స్టేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని "అమృత్ భారత్ స్టేషన్ పథకం" కింద ఎంపికైన 53 రైల్వే స్టేషన్లలో ఒకటి. దీనిని రూ. 32.37 కోట్ల వ్యయంతో "అమృత్ భారత్ స్టేషన్ పథకం" కింద పునరాభివృద్ధి చేస్తున్నారు. భీమవరం టౌన్ రోజుకు సగటున 7587 మంది ప్రయాణికులకు సేవలనందిస్తూ 33.20 కోట్ల వార్షిక ఆదాయంతోవిజయవాడ-భీమవరం జంక్షన్ విభాగంలోనున్న 'ఎన్. ఎస్. జి -3' కేటగిరీ రైల్వే స్టేషన్. ఈ స్టేషన్లో అన్ని ఎక్స్ప్రెస్ %ం% ప్యాసింజర్ రైళ్లు ఆగుతాయి.భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లాలో ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరి ప్రధాన వాణిజ్య కేంద్రాలలో ఒకటి ఆహార ప్రాసెసింగ్, ఆక్వా కల్చర్, రైస్ మిల్లులు వంటి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు పట్టణ ఆదాయానికి ప్రధాన వనరులు. భీమవరం ఐదు పవిత్ర పంచారామాలలో ఒకటైన గుణుపూడి సోమేశ్వర (సోమరామ) ఆలయం మరియు స్థానిక దేవత మావుళ్లమ్మ ఆలయం కారణంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శివలింగం చంద్ర మాసం ప్రకారం అమావాస్య (చంద్రుని లేని రోజు ) సమయంలో నలుపుగా మరియు పౌర్ణమి (పౌర్ణమి రోజు) సమయంలో తెలుపుగా దాని రంగును మార్చడానికి ప్రసిద్ధి చెందింది.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు :అదనపు కవర్ ఓవర్ ప్లాట్ఫారమ్ల ఏర్పాటుప్లాట్ఫారమ్ ఉపరితలానికి మెరుగుదలలుప్రీమియం మాడ్యులర్ టాయిలెట్ల ఏర్పాటు (పురుషులు, మహిళలు మరియు దివ్యాంగులకు ప్రత్యేకం )వెయిటింగ్ హాల్ ఏర్పాటు.ముఖభాగం ప్రసరణ ప్రాంతానికి మెరుగుదలలు. స్టేషన్ లైటింగ్, పి.ఎఫ్ లైటింగ్, సర్క్యులేటింగ్ ఏరియా లైటింగ్లో మెరుగుదలలు మరియు ఆధునిక సైనేజ్ బోర్డుల ఏర్పాటు.పూర్తయిన పనులు:ప్లాట్ఫామ్ ఉపరితలం, కవర్ ఓవర్ ప్లాట్ఫామ్ షెల్టర్లు, వెయిటింగ్ హాల్, మాడ్యులర్ టాయిలెట్, ముఖభాగం, సర్క్యులేటింగ్ ఏరియా, లిఫ్ట్ల పనులు మొదలైన వాటితో సహా 55 శాతం కంటే ఎక్కువ భౌతిక పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది చివరి నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమైనది.

# లోకేష్ కు తప్పుడు సమాచారం పోలీసుల డబుల్ గేమ్స్ రాజేష్ మహాసేన షాకింగ్



**అమరావతి:**ఏపీలో నిత్యం తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే టీడీపీ నేత మహాసేన రాజేష్ ఈసారి పోలీసుల్ని టార్గెట్ చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు పోలీసులు ఓ విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చారని, ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలుచేసేందుకే ఇలా చేస్తున్నారంటూ సంచలన విమర్శలు చేశారు. దీంతో రాజేష్ మహాసేన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి.తాజాగా హైదరాబాద్ నుంచి వచ్చిన పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి సమీపంలో హైవే పక్కన విగతజీవిగా కనిపించారు. ఇది రోడ్డు ప్రమాదమని పోలీసులు చెప్తుండగా.. కాదు హత్యేనని కుటుంబ సభ్యులు, అభిమానులు, క్రైస్తవులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత మహాసేన రాజేష్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ పోలీసులపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రవీణ్ పగడాల మృతి విషయంలో పోలీసులు చాలా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు.ప్రవీణ్ ది హత్య కాదు ఆక్సిడెంట్ అని కొందరు పోలీసులు మంత్రి నారా లోకేష్ కి సమాచారం ఇచ్చారని, ఆ సమాచారం ఇచ్చిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని రాజేష్ మహాసేన కోరారు. ప్రభుత్వాన్ని కావాలని బద్నాం చేయడానికే కొందరు పోలీసులు ఇలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీసులు అనవసరంగా తమతో డబుల్ గేమ్స్ ఆడుతున్నారని విమర్శించారు. ఈ రోజు సాయంత్రం లోపు ఈ కేసులో అన్ని నిజాలను బయట పెట్టాలని పోలీసుల్ని ఆయన డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తారన్న ఉత్కంఠ నెలకొంది.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన పాస్టర్ ప్రవీణ్ మృతిని పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇప్పటివరకూ కీలకమైన ఆధారాలేవీ సంపాదించలేకపోయారు. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# వైసీపీ దూకుడుకు వైజాగ్ లో బ్రేక్ కూటమి తాజా ప్లాన్

**విశాఖ :**ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించినా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థలపై ఇంకా వైసీపీ పట్టు కొనసాగుతూనే ఉంది. మెజార్టీ స్థానిక సంస్థల్లో పీఠాలు ఇంకా వైసీపీ చేతుల్లోనే ఉన్నాయి. దీంతో వీటిని చేజిక్కించుకునేందుకు కూటమి పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. అయితే వాటిని అడ్డుకునేందుకు వైసీపీ కౌంటర్ ప్లాన్లు కూడా వేస్తోంది. దీని ఫలితమే తాజాగా వెలువడిన కడప జడ్పీ సహా కొన్ని స్థానిక సంస్థల ఫలితాల్లో వైసీపీ హవా. దీంతో కీలకమైన విశాఖ కార్పోరేషన్ లో వైసీపీకి అవకాశం ఇవ్వకుండా కూటమి ఎత్తులు వేస్తోంది.గ్రేటర్ విశాఖ కార్పోరేషన్ లో వైసీపీ హవాకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ప్రయత్నాలు చేస్తోంది. అయితే స్థానిక సంస్థల్లో నాలుగేళ్ల పాటు అవిశ్వాస తీర్మానం పెట్టకుండా నిషేధం ఉండటంతో చేసేదేమీ లేక తెరవెనుక ప్రయత్నాలు చేసింది. తాజాగా ఆ నిషేధం గడువు పూర్తి కావడంతో జీవీఎంసీ మేయర్ పీఠంపై కన్నేసిన కూటమి పార్టీలు వైసీపీ నుంచి కార్పోరేటర్ల ఫిరాయింపుల్ని ప్రోత్సహించడం మొదలుపెట్టేశాయి.దీంతో అప్రమత్తమైన వైసీపీ తమ కార్పోరేటర్లను హైదరాబాద్, బెంగళూరు క్యాంప్ లకు తరలించేసింది. అక్కడా సేఫ్ కాదనుకుంటే వారిని మలేషియాకు కూడా తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కడప జడ్పీ సహా పలు చోట్ల ఇలాంటి క్యాంప్ రాజకీయాలతోనే పీఠాలు కాపాడుకున్న వైసీపీ ఇప్పుడు అదే ప్రయోగం విశాఖలోనూ రిపీట్ చేస్తోంది. దీంతో కూటమి పార్టీలు వైసీపీకి కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి.విశాఖ కార్పోరేషన్ లో అవిశ్వాసం లెక్కలపై కూటమి అలర్ట్ అయింది.




కూటమికి అనుకూలంగా ఉన్న కార్పొరేటర్ల పాస్ పోర్టులు ఇప్పటికే ఆయా పార్టీలు సేకరించినట్లు తెలుస్తోంది. కార్పోరేటర్లు మలేషియా లేదా మరో దేశంలో క్యాంప్ పెడతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే వైసీపీ కార్పొరేటర్లు బెంగళూరులో మకాం వేసినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన వారిని తమవైపు తిప్పుకోవడం, కాపాడుకోవడంపై కూటమి ఫోకస్ పెడుతోంది

# వేసవి దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్.. మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

**హైదరాబాద్:** వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఎర్ర మంజిల్లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈలతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగు నీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. వరుసగా పండుగలు వస్తున్నాయని.. ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయో చూడాలని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు.



జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు.స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదని అన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రబి సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు






**నిర్మల్:-** పట్టణంలోనే శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రబి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రి యలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టెంట్ త్రాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, తదితర పరికరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఒ పాపయ్య, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాంలో అత్యంత పవిత్రమైన పర్వదినం రంజాన్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

**గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆవ జగన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్ నగర్ మార్చ్28:** ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన మాసంగా, పర్వదినంగా ముస్లింలు రంజాన్ ను జరుపుకుంటారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఆవ జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింల భక్తిశ్రద్ధలకు నిదర్శనమని, దయ, సహనం పెంపొందుతాయని అన్నారు. రంజాన్ మాసంలో ఎవరైతే ఉపవాస దీక్ష చేస్తారో వారిలో ఆధ్యాత్మిక శుద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో మతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఆనవాయితీ అని, అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాలకు సంబంధించిన పర్వదినాలలో, వేడుకల్లో పాల్గొని తమ మానవత్వ భావాన్ని చాటుతారని తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో జగన్ ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మన్నె కవిత నారాయణ, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నటరాజ్, వీరేశం గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నరసింహా నాయకులు ఫారూఖ్, అంజయ్య, కిరణ్ గౌడ్, ఆనంద్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## శ్రీ రాగాలో ఘనంగా ఫుడ్ ఫెస్ట్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం క్వాలిటీ పరిధిలోని మేదర బస్తిలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో శుక్రవారం ఫుడ్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిస్తూ మన భారత దేశ ఆహార సంస్కృతికి మూలమైన ఆహార




సాంప్రదాయాల పట్ల అవగాహనను కల్పిస్తూ శ్రీ రాగాలో ఫుడ్ ఫెస్ట్ ను నిర్వహించారు. పిల్లలు వారి పేరెంట్స్ సహాయంతో ఇంటి వద్దనే వారి ఫుడ్ ఐటమ్స్ ను ప్రిపేర్ చేసుకొని వచ్చారు. ఈ ఫుడ్ లో స్పైసి గాని ఆయిల్ గాని నాన్ వెజ్ గాని పొయ్యిమీద ఉడికించిన ఫుడ్ ఐటమ్స్ గాని ఉండకుండా తెచ్చిన ఐటమ్స్ అన్నింటినీ స్టాల్స్ లా ఏర్పాటు చేసి ప్రతి ఫుడ్ ఐటమ్ కు కొంత ధర నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్ట్ ను విజిట్ చేయాలని పేరెంట్స్ ను ఆహ్వానించారు. పేరెంట్స్ అందరూ ఈ ఫుడ్ ఫెస్ట్ ను బిజిట్ చేసి ఈ ఫుడ్ ఐటమ్ ను కొనుక్కుని ప్రతి ఒక్కరి ఫుడ్ ఐటమ్ ను రుచి చూశారు. ఈ ఫుడ్ ఫెస్ట్ ను సందర్శించిన ప్రతిఒక్కరూ ఆశ్చర్యపోయారు..భారత దేశం యొక్క విభిన్న శాస్నృతుల్ని శ్రీ రాగాలో పిల్లలందరికీ అవగాహన కల్పిస్తున్నారు. అందుకు మేనేజ్మెంట్ ను పలువురు అభినందిస్తున్నారు. ఈ ఫుడ్ ఫెస్ట్ లో ఏర్పాటు చేసిన సేల్స్ కోయింటర్ ద్వారా కలెక్ట్ అయిన అమౌంట్ మొత్తాన్ని శ్రీ రాగా చిన్నారుల చేతుల మీదుగా అనాధ సరణాలయానికి డొనేట్ చేయుటకు నిశ్చయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్యం మల్లారపు వర ప్రసాద్, డైరెక్టర్ కవిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్:-** పట్టణంలో కలెక్టర్ కార్యాలయంలోజిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ప్రజలు, అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు.

# టీచర్స్ బెనిఫిట్స్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**యస్.టీ.యూ టీయస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ టీచర్స్ కు ఉద్యోగవిరమణ తర్వాత అందవలసిన పెండింగ్ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని యస్.టీ.యూ టీయస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానంద్ గౌడ్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న మేకల జ్యోతి రాణి ఉద్యోగ విరమణ ఈ నెల 31న చేయవలసి వుండగా ముందస్తుగా శుక్రవారం పాఠశాలలో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎస్ బొమ్మనపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పొగాకు లక్ష్మి అధ్యక్షత వహించగా టేకులపల్లి ఎంఈఓ జగన్ సారధ్యం వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాక్టో చైర్మన్ సదానంద గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం టీచర్స్ కు ఉద్యోగ విరమణ బెనిఫిట్స్, జీ.పీ.యఫ్ ను వెంటనే అందచేయాలన్నారు. చిత్త శుద్ధి అంకిత భావంతో పని చేస్తే ఖచ్చితంగా గుర్తింపు వస్తుందనీ
జ్యోతి రాణి గతంలో వివిధ పాఠశాలలో విధులు నిర్వహించి ప్రభుత్వంచే పొందిన అవార్డులను గుర్తు చేశారు. ప్రతి ఉపాధ్యాయులు జ్యోతి రాణి ని ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తులు సూచించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విద్యా బుద్ధులు నేర్పించిన జ్యోతి రాణి గురువును సన్మానించారు. జిల్లా విద్యాశాఖ నుండి మానిటరింగ్ ఆఫీసర్ నాగ రాజశేఖర్ మాట్లాడుతూ జ్యోతి రాణి వివిధ పాఠశాలలో చేసిన సేవలు వాటికి గుర్తింపుగా వచ్చిన అవార్డ్ ను ఒక పుస్తక రూపంలో పొందుపరచి అందిస్తే భావి తరాల ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని విద్యాబోధనకు ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాఖ్యతగా వ్యవహరించిన స్కూల్ ఇంచార్జి హెచ్ఎం జర్పుల పద్మ, ఐ ఈ ఆర్ పి టీచర్ నీరజా షారోన్ సన్మాన పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు. జిల్లా సమ్మిళిత విద్యాశాఖ అధికారి సైదులు, అకడమిక్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కొండలరావు, భద్రాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తాళ్లూరు వెంకటేశ్వరరావు, పాఠశాల స్థలదాత, ఎల్ ఎం బి బ్యాంక్ మాజీ చైర్మన్ దోర్నాల పాపారావు, కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొదమూరు శ్రీనివాసరావు, ప్రతినిధులు పల్లపోతు సాయి, హంసరాజ్ జకోటియా, మొరిశెట్టి నరసింహారావు, ఎన్నారై డోనర్స్ అసోసియేషన్ ప్రతినిధి మిట్టపల్లి పాండురంగారావు, సమాజ సేవకుడు మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, కాంగ్రెస్ నాయకుడు బుర్ర ధర్మయ్య, దోర్నాల మోహన్ రావు, నారదాసు బిక్షమయ్య, కృష్ణ, నరసింహారావు, వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాధవ రావు, సుబ్బారావు, చందర్, మంగీలాల్, లాల్ అహమ్మద్, హత్తి రామ్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ లోని అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొని జ్యోతి రాణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చారు.

# మేకల జ్యోతి రాణి సేవలు అభినందనీయం

**ఉద్యోగ విరమణ సన్మాన సభలో వక్తలు పాల్గొన్న ఉపాధ్యాయులు ప్రముఖులు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఇటు టీచరుగా అటు హెచ్ఎం గా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ సామాజిక సేవలో పాలుపంచుకుంటూ ముందుకు సాగిన మేకల జ్యోతి రాణి సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన మేకల జ్యోతి రాణి శుక్రవారం ఉద్యోగ విరమణ గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభకు ప్రముఖులు తదితరులు పాల్గొని ప్రసంగించడం జరిగింది. మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సీనియర్ రాజకీయ నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సంఘసేవకుడు లగడపాటి రమేష్ లు పాల్గొని మాట్లాడారు. టీచర్ మేకల జ్యోతి రాణి ఎక్కడ పని చేసిన ఆ పాఠశాల అభివృద్ధిలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఆమె అందించిన సేవలకు గాను జిల్లా కలెక్టర్లు ఇతర అధికారుల చేత చేతుల మీద అవార్డుల సైతం తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా జ్యోతి రాణి విద్యా అభివృద్ధిపైనే దృష్టిపెట్టేవారని పేర్కొన్నారు. పాఠశాలలో మంచి వాతావరణం కల్పించాలని లక్ష్యంతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించేవారని తెలిపారు. విద్యతోనే దేశాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. విద్య అనేది ఉంటే జీవితం బంగారు మయంగా ఉంటుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధచూపి విద్య రంగంలో రాణించే విధంగా చిత్తశుద్ధితో ప్రోత్సహించాలని తెలిపారు. చిన్న వయసులోనే క్రమశిక్షణ నేర్పితే పెద్దయిన తర్వాత అదే క్రమశిక్షణ కొనసాగుతుందని చెప్పారు. అనంతరం ఉద్యోగ విరమణ గావించిన సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్ సతీమణి మేకల జ్యోతి రాణిని పలువురు ఉపాధ్యాయులు ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమాల్లో విద్యాశాఖ అధికారులతో పాటు వ్యాపార ప్రముఖులురాజకీయ నాయకులు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు






**నిర్మల్:-** పట్టణంలో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా గత పలు ఎన్నికల్లో పోలీసు శాఖ వారి సహకారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రత్యేక ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ తీరుకు సంబంధించి వివరాలను అధికాం ులను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగ్గా రాబోవు ఎన్నికలను నిర్వహించాలన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించామన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజులలో ఎన్నికలను ఇది స్ఫూర్తితో మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు



**నిర్మల్:-** పట్టణంలో కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ నియమాలను పాటించని పలు రైస్ మిల్లుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్ మిల్లర్లు, అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలు ఉన్న 9 రైస్ మిల్లులను జప్తు చేసి, చట్ట ప్రకారం కేసులను నమోదు చేసినట్టు తెలిపారు. ధాన్యానికి సంబంధించి 38 కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని, 20 ఎకరాల రైస్ మిల్లర్ల యజమానుల భూములను బ్లాక్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్:-** పట్టణంలో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారి డైరీ ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ అసోసియేషన్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బాబురావు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పుష్ప, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం ను కలిసిన మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు, (మార్చి 28) :** ఉమ్మడి మద్దూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి మద్దూరు మండలానికి చెందిన పలు అభివృద్ధి అంశాల గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు . మద్దూరు మండలంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు, అలాగే ఐటిఐ కళాశాల, మండల కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటు , మద్దూరు పట్టణ కేంద్రంలో క్రీడా ప్రాంగణము ఏర్పాటు చేయాలని అలాగే కొత్తపల్లి మండలంలో వ్యవసాయ గోదాములు, బీసీ గురుకుల పాఠశాల, నిడ్జింత గ్రామానికి పీహెచ్సీ మంజూరు, బీసీ విద్యార్థుల వసతి గృహం తదితర అంశాల ఏర్పాటు కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, హన్మి రెడ్డి, రమేష్ రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బావోజి జాతరకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన నాయకులు



**మద్దూరు, (మార్చి 28):** శుక్రవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిస ఏప్రిల్ నెల11,12,13,14, తేదీలలో కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి లో జరిగే ఆదివాసి గిరిజన లంబాడా/బంజారాల ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ శ్రీ గురులోకామసంద్ ప్రభు దేవస్థానం(మజీ)బావాజీ జాతర పోస్టర్లను విడుదల చేయించారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ వంశస్తులు,గ్రామ,మండల నాయకులు బావాజీ జాతరకు ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో పలువురు బంజారా నాయకులు ఉన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి.**




**ములుగు ప్రతినిధి మార్చి 28** జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని,ప్రమాదాలు కారణమ య్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్‌లతో కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో,ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించ డానికి బారికేట్స్‌తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని,అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు.డి ఎస్ పి రవీందర్ మాట్లాడు తూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారులు

**పెంచికల్ పేట్:మార్చి 28,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ ఫారెస్ట్ పరిధిలోనీ లుగాయిని చంపి మాంసం తరలిస్తున్న వ్యక్తులను 28.మార్చి 2025 తెల్లవారుజామున రెండు గంటల సమయంలో విస్వసనీయ సమాచారం మేరకు లోడుపల్లి అటవీ సెక్షన్ పరిధిలో నీల్గాయి వేట జరిగినదనే సమాచారం మేరకు పెంచికల్పేట్ రేంజ్ లోని సిబ్బంది దాడులు నిర్వహించగా అటవీ అధికారులు పట్టుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెల్పిన వివరాలప్రకారం.. 1. చాపిడే వెంకటేష్ (తండ్రి )శంకర్ గ్రామం కొండపల్లి



2. ఆత్రం రవి (తండ్రి) పరదేశి( గ్రామం) కొండపల్లి 3. గొర్లపల్లి మొండి (తండ్రి) పరదేశి( గ్రామం)4. మన్నేపల్లి శ్రీహరి (తండ్రి) బాపు5. ఆత్రం భీమయ్య (తండ్రి) పొట్టి6. దుర్గం రవిందర్ (తండ్రి) చంద్రయ్య (గ్రామం ) ఎల్లూరు గ్రామము అను ఆరుగురు నిందితులను గుర్తిం చడం జరిగింది వీరిలో దుర్గం రవీందర్ మరియు చప్పిడి వెంకటేష్ ను అదుపులోని తీసుకొని విచారిస్తుండగా మిగతావారు తప్పించుకొని పరారైనారు,తదుపరి కేసు విచారణ జరు గుచున్నది,వీరిలో దుర్గం రవీందర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మేరగూడ కు సంబం ధిం చిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ కేసు విచారణలోఎఫ్ బి ఓ సంగదీప్, సతీ ష్,లచ్చన్న,మనోహర్,ఎఫ్ ఎస్ ఓ, శంకర్,అనిమల్ట్రాకర్లు శ్రీకాంత్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ఫోటో రైటప్(28ఎన్ఎస్ఆర్ఎ40) గుర్రంపోడ్లో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడ్, మార్చి 28:**
:క్రీడలతో స్నేహ భావం పె రుగుతుందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారము మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం వలన క్రీడాకారుల మధ్య స్నేహభావం పేరుగుతుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు.అనంతరం క్రికెట్ నిర్వహకులు షేక్ మౌలానా, వెలుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. క్రికెట్ పోటీలలో జిల్లా స్థాయి నుంచి 26 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్,వెలుగపురి కరుణాకర్ రావు, షేక్ సయ్యద్ మియా , జాల చిన్న సత్తయ్య యాదవ్, పగిళ్ల లాలయ్య, గుండెబోయిన కిరణ్, చాడ చక్రవర్తి, మన గ్రోమోర్ మేనేజర్ వడ్డెగోని సైదులు గౌడ్, రావుల ఏడుకొండల్, కునూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, వెలుగపురి రాంబాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహన్రావు

**పార్వతిపురం మన్యం జిల్లా. మార్చి 28,**కాలానుగుణ వ్యాదులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ మేరకు కుమ్మరిగుంట పంచాయతీ పరిధిలో ఉన్న కందివలస గ్రామంలో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిభిరంలో చేపట్టిన వైద్య పరీక్షలు,ఆరోగ్య తనిఖీలు,అందజేసిన చికిత్సా వివరాలు పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించారు.అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.డీహైడ్రేషన్, త్రాగునీరు విషయమై జాగ్రత్తలు సూచించారు. వేసవి రీత్యా ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని,చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే విరేచనాలు,వాంతులు మొదలగు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచించారు. క్షేత్ర స్థాయిలో అనారోగ్య లక్షణాలను సకాలంలో గుర్తించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు త్రాగునీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరు పరిశీలించారు. దోమలు,లార్వా సమస్యాత్మక ప్రదేశాల వివరాలు విసిహెచ్ యాప్ లో నమోదు చేయాలన్నారు.వేసవి లో ప్రబలే అనారోగ్య సమస్యలు,తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. అరుణ్ కుమార్,ఏఎంఓ సూర్యనారాయణ, పిహెచ్ఎన్ విజయకుమారి,వైద్య సిబ్బంది వాణి,శారద,రమేష్ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**పెంచికల్ పేట్:మార్చి 28,**
:కొమరం బీమ్ఆసి ఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలకేంద్రం లో వాహన తనిఖీలో భాగంగా అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం ఎలకపల్లి పెట్రోల్ బంక్ వద్ద ఉదయం 5 గంటల ప్రాంతంలో పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కొమురయ్య తెలిపిన వివరాల ప్రకా రం..... బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామం నుం చి హుస్నాబాద్ ఎద్దుల అంగడికి తరలిస్తున్న ఐదు ఎద్దులు, రెండు దున్నపోతులను తరలి స్తున్న వాహనాన్ని ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో పట్టుకున్నారు. కరీంనగర్ కు చెందిన జాఫర్, మహ్మద్ రఫీ, బెజ్జూర్ మండలం కుకుడ గ్రామానికి చెందిన శ్రీశైలం అను ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సర్పంచుల పోస్టు కార్డు ఉద్యమం పెండిగు బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రికి మాజీ సర్పంచ్ పోస్టు కార్డు ద్వారా వినతి

**రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి**

**రంగారెడ్డి : మార్చి 28,** తెలంగాణ వ్యాప్తంగా గ్రామపం చాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెం డింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెల లుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచే స్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీం పట్నం మండలం రాయపోల్ గ్రామంలో పోస్టాఫీసు దగ్గర ముఖ్యమ ంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డు పంపారు.అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ధ్వజమెత్తారు.ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమం నకు రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచివేయడం తగదని అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రి కి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదు అని అడిగారు. హంగులు,ఆర్భాటాలకు, ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పరామర్శ

**పార్వతీపురం మన్యం జిల్లా,పాలకొండ,మార్చి 28,**ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా దోనుభాయి ఆశ్రమపాఠశాలలో మృతి చెందిన గిరిజన విద్యార్థి చలపతి కుటుంబసభ్యులను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పరామర్శించారు. అనుకోని సంఘటనలో ఆకస్మికంగా మరణించిన విద్యార్థి మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఎమ్మెల్యే జయకృష్ణ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ ప్రస్తుతం ఖర్చులు కోసం మరణించిన అబ్బాయి కుటుంబానికి 10,000 ఇవ్వడం జరిగింది. అధికారులు, ఆసుపత్రి సూపరెంట్ జి. నాగభూషణ్ హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా కుటుంబసభ్యులకు అప్పగించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల యం పి పి ప్రతినిధి బొమ్మలి సుధాకర్ రావు, కూటమి యువ నాయుకులు జాడ శ్రీధర్, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి నవీన్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, భామిని సీతంపేట కూటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ఆరంభం

**ప్రారంభించిన వి కే ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలుగపురి కరుణాకర్ రావు**



**గుర్రంపోడు :మార్చి 28**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని క్రికెట్ టోర్నమెంట్ గురువారం వి కే ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగాపురి కరుణాకర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, ఉప సర్పంచ్ పగిళ్లలాయ, యాదవ సంఘం అధ్యక్షులు జాలచిన సత్తయ్య, కిరణ్, చక్రవర్తి, కోనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, వెలగాపురి రాంబాబు రావు, రావుల కొండలు, యూత్ సభ్యులు, షేక్ మహబూబ్, వెలుగు సత్యనారాయణ, బొడ్డుపల్లి జగదీష్, చిన్న రాజు, షేక్ మౌలానా, ప్రశాంత్, శివరాజ్, మల్లేష్, అమీర్, భాటియా, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం జిల్లాలో ఒకే పెళ్లి మండపంలో ఇద్దరు యువతులతో వివాహం చేసుకున్న ఓ యువకుడు



**కొమరం భీమ్ : మార్చి 28,** :ముందుగానే శుభలేఖలను కూడా ఆ ఇద్దరు యువతులను పెళ్లి చేసుకుంటున్నట్లు అచ్చు వేయించాడు 500 మంది అతిథుల సమక్షంలో ఆ ఇద్దరి మెడలో తాళి కట్టాడు.ఆ తర్వాత ఆ జంటను.. సారీ, ముగ్గురు కదా, జంట అనలేం.. ఆ భర్త... భార్యలను అతిథులందరూ ఆశీర్వదించారు..కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో జరిగిన ఈ పెళ్లి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పెళ్లి ఫోటోలు, శు భలేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆ యువకుడు ఇద్దరు యువతులతోనూ ప్రేమలో పడటం. ఆ విషయం తెలిసి కూడా ఇద్దరి యువతులు యువకుడితో కలిసి జీవించడానికి నిర్ణయించుకున్నారు. ఒకే వేదికపై ఈ పెళ్లి తంతు జరగడం విశేషం.


# మేకల నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు: మార్చి 28**
:నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడు మండలం,వద్దిరెడ్డి గూడెం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మేకల నాగిరెడ్డి మరణించారని తెలుసుకొని స్వయాన వారి ఇంటికి వచ్చి వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబాన్ని కి సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకల కోటిరెడ్డి , కోనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, కమతం జగదీశ్వర్ రెడ్డి, వద్ది రెడ్డి కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు వయా భద్రాచలంకు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసు

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మార్చి 28**శ్రీరామనవమి సందర్భంగా సాలూరు నుంచి భద్రాచలంకు ఎక్స్ ప్రెస్ ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్



బి.సూర్యనారాయణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బస్సు ఏప్రిల్ 5న మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరు తుందని అన్నారు. భద్రాచలం వెల్లదలిచే భక్తులు ముందుగా సర్వీస్ నెంబర్ 92581/92582 తో రిజర్వేషన్ చేయించుకోవాలని సూచించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 5వ తేదీన బయలుదేరిన బస్సు మరల 6వ తేదీ సాయంత్రం 6గంటలకు భద్రాచలం నుంచి తిరుగు ప్రయాణం అవుతుందని అన్నారు.డిపో మేనేజర్ 9959225622 అసిస్టెంట్ మేనేజర్ 9949916017 డిప్యూటీ సూపర్డెంట్ 6303396120 వివరాలు కొరకు సంప్రదించగలరు.

# పంబన్ బ్రిడ్జి సిద్ధం!.. శ్రీరామనవమి రోజున ప్రారంభం



**రామేశ్వరం: మార్చి 28,** :రామేశ్వరం వెళ్లే పర్యాటకులను ఆకట్టుకుంటున్న తమిళనాడులోని పాత పంబన్ బ్రిడ్జి స్థానాన్ని కొద్దిరోజుల్లో కొత్త వంతెన ఆక్రమించనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం 2024 సెప్టెంబర్లో పూర్తి కాగా వచ్చే నెలలో శ్రీరామనవమి సందర్భంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నౌకల రాకపోకల కోసం తెరుచుకొనేటప్పుడు పాత వంతెన రెండు రెక్కలుగా విడిపోతుంది. కాగా కొత్త వంతెన అమాంతం నిలువునా 22 మీటర్ల పైకి లేస్తుంది.

# రైతు సేవ సహకార సంఘం 52వ మహాజన సభ



**రంగారెడ్డి జిల్లా : మార్చి 28,:**తుర్క యాంజాల్ రైతు సేవా సహకార సంఘం 52 వ మహాజన సభ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. త్వరలోనే రైతు భరోసా పూర్తి జరుగుతుందని తెలిపారు. రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం పాలకవర్గం సభ్యులు, బ్యాంక్ సిబ్బందిరైతులు పాల్గొన్నారు..

# ఆర్సీబీ వర్సెస్ సీఎస్కే హిస్టారికల్ క్లాష్.. ప్లేయింగ్ 11 ఇదే



ఆర్సీబీ– సీఎస్కే.. ఐపీఎల్‌లో వీటిని చిరకాల ప్రత్యర్థులుగా చెబుతుంటారు. ఈ రెండు జట్లు బరిలోకి దిగితే కొదమసింహాల్లా కొట్టుకుంటాయి. ట్రోఫీ సంగతి తర్వాత.. ఫస్ట్ ఈ మ్యాచ్‌లో గెలవాలి అని డిసైడ్ అవుతాయి. ఈ రెండు టీమ్స్ మధ్య రైవల్రీ క్యాష్ రిచ్ లీగ్‌కే హైలైట్ అని చెప్పాలి. అలాంటిది మరోమారు బెంగళూరు, చెన్నై తలపడనున్నాయి. శుక్రవారం సాయంత్రం చెపాక్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఇవాళ్టి క్లాష్‌లో ఇరు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుంది అనేది ఇప్పుడు చూద్దాం..చేంజెస్ ఇవే..విన్నింగ్ స్ట్రీక్‌ను కంటిన్యూ చేయాలని చూస్తున్న చెన్నై జట్టు.. దాదాపుగా తొలి మ్యాచ్‌లో ఆడించిన జట్టునే రిపీట్ చేసే చాన్స్ కనిపిస్తోంది. ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర బరిలోకి దిగుతారు. దీపక్ హుడా, రచిన్ రవీంద్ర వరుసగా ఫస్ట్ డౌన్, సెకండ్ డౌన్‌లో ఆడతారు. శివమ్ దూబె, సామ్ కర్రన్, ధోని ఫినిషింగ్ బాధ్యతలు చూసుకుంటారు. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, నూర్ అహ్మద్ దిగుతారు. నాథన్ ఎల్లిస్, ఖలీల్ అహ్మద్ పేస్ రెస్పాన్సిబిలిటీస్ చూసుకుంటారు. రాహుల్ త్రిపాఠి, కమ్లేష్ నాగర్‌కోటిలో ఒకరు మ్యాచ్ కండీషన్స్‌ను బట్టి ఇంపాక్ట్ ప్లేయర్లుగా ఆడతారు.ఒక్క మార్పు ఖాయంఆర్సీబీలో రెండు మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. పేసర్ భువనేశ్వర్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయం. ఓపెనర్లుగా కోహ్లీ, సాల్ట్ ఆడతారు. కెప్టెన్ పాటిదార్ ఫస్ట్ డౌన్‌లో, లియామ్ లివింగ్‌స్టన్ సెకండ్ డౌన్‌లో దిగడం పక్కా. జితేష్ శర్మ, టిమ్ డేవిడ్ ఫినిషింగ్ బాధ్యతలు చూసుకుంటారు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మ స్పిన్ రెస్పాన్సిబిలిటీస్ తీసుకుంటారు. జోష్ హేజల్‌వుడ్, భువనేశ్వర్ పేస్ యూనిట్‌ను నడిపిస్తారు. మ్యాచ్ సిచ్యువేషన్‌ను బట్టి పడిక్కల్, యష్ దయాల్‌లో ఒకరు ఇంపాక్ట్ సబ్‌గా ఆడతారు. సీఎస్కే ప్లేయింగ్ 11 (అంచనా):రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర, దీపక్ హుడా, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, సామ్ కర్రాన్, ఎంఎస్ ధోని (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, నూర్ అహ్మద్, నాథన్ ఎల్లిస్, ఖలీల్ అహ్మద్.

ఇంపాక్ట్ సబ్: రాహుల్ త్రిపాఠి/కమ్లేష్ నాగర్‌కోటి.ఆర్సీబీ ప్లేయింగ్ 11 (అంచనా):విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, రసిఖ్ దార్, సుయాష్ శర్మ, జోష్ హేజల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్.

# ఆర్సీబీ గెలుపు దాహం తీర్చుకుంటుందా..



మే నెల 21వ తేదీ, 2008. ఈ తేదీ ప్రత్యేకత ఏంటని అనుకుంటున్నారా.. చివరగా చెపాక్ స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ గెలిచింది ఆ రోజే. దాదాపు 17 ఏళ్ల కింద చెన్నైని వాళ్ల సొంతగడ్డపై ఓడించింది ఆర్సీబీ. ఆ తర్వాత ఇన్నేళ్లలో ఎన్నిసార్లు మ్యాచులు జరిగినా చెపాక్‌లో ధోని టీమ్‌దే పైచేయి. టీమ్ నిండా స్టార్లతో బరిలోకి దిగినా ఎల్లో ఆర్మీని ఆపలేకపోయింది కోహ్లీ జట్టు. ఈసారి చరిత్రను తిరగరాయాలని బెంగళూరు.. మళ్లీ హిస్టరీ రిపీట్ చేయాలని సీఎస్కే పంతంతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రికార్డులు ఏం చెబుతున్నాయి, బలాబలాలు ఎలా ఉన్నాయి.. ఓవరాల్‌గా ఇవాళ ఈ రెండు జట్ల మధ్య జరిగే యుద్ధంతో గెలిచేదెవరు అనేది ఇప్పుడు చూద్దాం..బలాలుజిచెన్నై: ఈ ఐపీఎల్‌ను సీఎస్కే గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది. తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. రచిన్ రవీంద్ర, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్‌లో స్పిన్నర్లు నూర్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు పేసర్ ఖలీల్ అహ్మద్ కూడా మంచి టచ్‌లో ఉన్నాడు. స్పిన్ అడ్డా అయిన చెపాక్ పిచ్‌పై సీఎస్కే స్పిన్నర్లను అడ్డుకొని పరుగులు చేయడం అంత ఈజీ కాదు.ఆర్సీబీ: ఫస్ట్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కేకేఆర్‌ను మట్టికరిపించడంతో కాన్ఫిడెంట్‌గా ఉంది బెంగళూరు. ఆ మ్యాచ్‌లో కోహ్లీ, సాల్ట్‌తో పాటు సారథి రజత్ పాటిదార్ బ్యాట్‌తో ఫామ్ చాటుకున్నారు. బౌలింగ్‌లో కృనాల్ పాండ్యా, జోష్ హేజల్‌వుడ్ రాణించారు. స్పిన్ వీక్‌గా ఉంది అనుకుంటే కృనాల్ ఆ లోటు కనపడనీయకుండా చేస్తున్నాడు.బలహీనతలుజిసీఎస్కే: మొదటి మ్యాచ్‌లో సీఎస్కే బ్యాటింగ్ తడబాటుకు గురైంది. రాహుల్ త్రిపాఠి, శివమ్ దూబె, సామ్ కర్రన్, దీపక్ హుడా రెండంకెల స్కోరు కూడా చేయలేదు. బ్యాటింగ్ లోపాల్ని అధిగమించకపోతే సీఎస్కేకు ఇబ్బందులు తప్పవు.ఆర్సీబీ: ఈ జట్టులో కృనాల్ ఒక్కడే కాస్త తెలిసిన స్పిన్నర్. సుయాష్ శర్మ ప్రతిభావంతుడే అయినా నిలకడగా వికెట్లు తీస్తాడని చెప్పలేం. అందునా తొలి మ్యాచ్‌లో అతడు ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నాడు. స్పిన్‌కు స్వర్గధామం లాంటి చెపాక్‌లో ఒకవేళ కృనాల్ గనుక ఫెయిలైతే బౌలింగ్‌లో బెంగళూరుకు కష్టమే. అటు బ్యాటింగ్‌లో పడిక్కల్ టీమ్‌కు సమస్యగా మారాడు. అతడు సాధ్యమైనంత త్వరగా ఫామ్‌ను అందుకోవాలి.హెడ్ టు హెడ్ఇప్పటిదాకా ఈ ఇరు జట్ల మధ్య 32 మ్యాచులు జరిగాయి. ఇందులో ఒక దాంట్లో ఫలితం రాలేదు. మిగతా వాటిల్లో చెన్నై 21 మ్యాచుల్లో నెగ్గగా.. 11 మ్యాచుల్లో బెంగళూరు విజయం సాధించింది. అయితే చెపాక్‌లో మాత్రం ధోని టీమ్‌దే పైచేయి. ఇప్పటివరకు అక్కడ జరిగిన 9 మ్యాచుల్లో ఎనిమిదింట సీఎస్కే.. కేవలం ఒకే ఒక మ్యాచ్‌లో ఆర్సీబీ నెగ్గాయి.గెలుపు అంచనాచెన్నైకి హోమ్ గ్రౌండ్, స్పిన్ బౌలింగ్, హెడ్ టు హెడ్ రికార్డులు అనుకూలంగా ఉన్నాయి. అటు ఆర్సీబీకి బ్యాటింగ్ పవర్ స్ట్రెంగ్త్‌గా ఉంది. ఇరు జట్ల బలాబలాలు, రికార్డులు, ప్రస్తుత ఫామ్, హోమ్ అడ్వాంటేజ్.. ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే నెగ్గడం ఖాయం.

# కాలిన నోట్లను బ్యాంకులో తీసుకుంటారా..

## క్యాష్ ఛేంజ్ చేసుకోవాలంటే ఏం చేయాలి

సగం కాలిన, పూర్తిగా డ్యామేజ్ అయిన నోట్లను బ్యాంకులో మార్చుకునే అవకాశం ఉంటుందా.. ఇటీవల ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఇంటి దగ్గర భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించిన తర్వాత చాలామందిలో రేకెత్తిన ప్రశ్న ఇది. ప్రమాదం తర్వాత భారీ మొత్తంలో కాలిన నోట్లు పోలీసుల చేతికి చిక్కడతో ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోల్లో నోట్లు పూర్తిగా బూడిదగా మారిపోవడాన్ని చూసి అంతా ఆశ్చర్యపోయారు. ఈ ఘటన తర్వాత మన దగ్గర పాతవి, చిరిగిన లేదా తగలబడిన నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవచ్చా? ఎంత వరకూ మార్చుకునే అవకాశముంది? అనే అనుమానాలు చాలామంది బుర్రలను తొలిచేస్తున్నాయి.ఎక్కడ మార్చుకోవాలి.. ఎంతిస్తారు..రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోట్ల మార్పిడి విషయంలో కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. సాధారణంగా బ్యాంకులు చిరిగిన లేదా పాత నోట్లను తిరిగి తీసుకొని కొత్త నోట్లను ఇస్తాయి. అది ప్రభుత్వ బ్యాంకైనా, ప్రైవేట్ బ్యాంకైనా నోటు స్పష్టంగా గుర్తించదగిన స్థితిలో ఉంటే



వాటిని తప్పక మార్చుకోవచ్చు. ఒకవేళ నోటు పూర్తిగా కాలిపోయిన లేదా గుర్తించలేనంతగా పాడైపోతే వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్‌లలో మాత్రమే మార్చుకోవాలి. అలాగే నోటుపై రాజకీయ నినాదాలు లేదా అనుచిత పదాలు రాసి ఉంటే అలాంటి నోట్లు చెల్లుబాటు కావు. నోటు సగానికి మించి కాలిపోతే..ఒక నోటు సగానికి మించకుండా కాలిపోయి ఉంటే బ్యాంకు పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించే అవకాశం ఉంది. అదే నోటు తీవ్రంగా పాడైపోయినప్పుడు బ్యాంకు తనిఖీ చేసినా ఒక్కసారిగా మొత్తం క్యాష్ ఇవ్వదు. వాటిని %=దీ×% ఆఫీస్‌కి పంపించి అక్కడి నుంచి ఆమోదం వచ్చిన తర్వాతే కొంత శాతం నగదుగా ఇస్తారు. ఉదాహరణకి రూ.500 నోటు చాలావరకు కాలిపోతే దానికి పూర్తి మొత్తం కాకుండా రూ.300 అలా ఇవ్వవచ్చు.ఒకసారికి ఎన్ని నోట్లు..ఒకసారి గరిష్ఠంగా 20 నోట్ల వరకే మార్పిడి చేయవచ్చు. అదీ రూ.5000 మొత్తాన్ని మించకూడదు. అంతకన్నా ఎక్కువ విలువ ఉన్న నోట్లు ఉంటే బ్రాంచ్ మేనేజర్‌కు ముందుగానే రాతపూర్వకంగా తెలియజేయాలి. మేనేజర్ ఆమోదించిన తర్వాతే అటువంటి నోట్ల మార్పిడి సాధ్యమవుతుంది.బ్యాంకులు నోట్లు తీసుకోకపోతే ఏం చేయాలి..ఒకవేళ బ్యాంక్ మార్పిడి చేసుకునేందుకు నిరాకరిస్తే ప్రత్యేక హెల్ప్‌లైన్‌కు కస్టమర్ ఫిర్యాదు చేయవచ్చు. 14440 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వొచ్చు లేదా కి మెయిల్ చేయొచ్చు. ఇవే కాకుండా వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయొచ్చు.

# మరి కాసేపట్లో సీఎస్కేతో మ్యాచ్.. ఆర్సీబీ వ్యూహం ఇదేనా



ఇంటర్నెట్ డెస్క్: మరో ఉత్కంఠ పోరుకు చెపాక్ స్టేడియం వేదిక కానుంది. అత్యధిక ప్రేక్షకాదరణ పొందిన సీఎస్కే, ఆర్సీబీ జట్ల మధ్య పోరు.. ప్రత్యర్థులుగా బరిలో నిలవనున్న ధోనీ, విరాట్.. ఫలితంగా ఉత్కంఠ పతాక స్థాయికి చేరుకుంది. అయితే, ఆర్సీబీతో ఇప్పటివరకూ ఆడిన మ్యాచుల్లో మెజారిటీ సందర్భాల్లో చెన్నై తన ఆధిపత్యాన్ని నిలుపుకుంది. రెండు జట్ల మధ్య మొత్తం 33 మ్యాచులు జరగ్గా 21 మ్యాచుల్లో చెన్నై విజయం సాధించింది. అయితే, కోల్‌కతాను మట్టికరిపించిన ఉత్సాహంతో ఉన్న బెంగళూరు.. చెన్నైకి గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఆర్సీబీ వ్యూహం ఇదేనా..చెపాక్ స్టేడియం స్పిన్‌కు అనుకూలం. ఈ పిచ్‌పై భారీ స్కోర్లు కొంచెం కష్టమే. బౌలర్లు ఈ మ్యాచ్‌లో కీలకం కానున్నారు. నూర్ అహ్మద, అశ్విన్, రవీంద్ర జడేజా స్పిన్ త్రయంతో సీఎస్కే బలంగా కనిపిస్తోంది. ఇక ఆర్సీబీ కూడా స్పిన్నర్లపై ఆశలు పెట్టుకుంది. గత మ్యాచులో కృనాల్ పాండ్య మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. 5.50 ఎకానమీ రేటుతో రెండు వికెట్లు తీసిన జాష్ హేజల్ వుడ్‌పై కూడా అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి.స్పిన్‌కు అనుకూలించే పిచ్ కాబట్టి ఆర్సీబీ అదనపు స్పిన్నర్‌ను రంగంలోకి దింపుతుందా అన్న చర్చ జరుగుతోంది. చెపాక్ పరిస్థితులను బట్టి స్వప్నిల్ లేదా మోహిత్ రాఠీని బరిలోకి దింపొచ్చు. రషీఖ్ సలామ్ దార్ స్థానంలో ఈ ఇద్దరిలో ఎవరో ఒకరు రావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

అయితే, సీఎస్కే మాత్రం తన బౌలింగ్ లైనప్‌లో ఎటువంటి మార్పులు చేయకపోవచ్చు. సీఎస్కే స్పిన్ త్రయం.. తమ జట్టుకు ముంబై ఇండియన్స్‌పై ఘన విజయాన్ని సాధించి పెట్టింది. ఆ మ్యాచ్‌లో నూర్ అహ్మద్, రవి అశ్విన్, రవీంద్ర జడేజా తమ సత్తా చాటారు. దీంతో, ఆర్సీబీ వ్యూహం ఎలా ఉంటుందనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# మనోడని నమ్మితే ముంచేశాడు.. ఎంత పని చేశావ్ సమద్



ఇంటర్నేషనల్ క్రికెట్ కంటే ఫ్రాంచైజీ క్రికెట్ చాలా డిఫరెంట్. ఈ తరహా క్రికెట్‌లో ఆటగాళ్లు ఒకే టీమ్‌లో ఆడాలనే నిబంధన లేదు. ప్లేయర్లకు నచ్చకపోయినా, భారీ ధర కావాలనుకున్నా ఇతర జట్లకు మారొచ్చు. ఆటగాళ్లు తమకు వద్దని ఫ్రాంచైజీలు భావించినా మారక తప్పదు. లాయల్టీకి ఇక్కడ చోటు ఉండదు. అయితే అభిమానులు మాత్రం ఆటగాళ్లు–ఫ్రాంచైజీలతో కనెక్ట్ అవుతారు. అందుకే రిటెన్షన్‌లు జరిగినప్పుడు ఎమోషనల్ అవుతుంటారు. ఒక టీమ్‌లోని ఆటగాళ్లు ఇంకో టీమ్‌కు మారి.. పాత జట్టు మీద చెలరేగితే ఫీల్ అవుతారు. సన్‌రైజర్స్ అభిమానులు ఇప్పుడు ఇలాగే బాధపడుతున్నారు. మనోడే మనకు విలన్ అయ్యాడని.. మనోడు అనుకుంటే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు పగోడు అయ్యాడని బాధపడుతున్నారు.చూస్తుండగానే ఖేల్‌ఖతంఐపీఎల్–2025లో తొలి ఓటమిని చవిచూసింది కమిన్స్ సేన. లక్నో సూపర్ జియాంట్స్‌తో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఓడింది ఎస్ఆర్‌హెచ్. అయితే ఓటమి కంటే కూడా సన్‌రైజర్స్ పాత ప్లేయర్లు చెలరేగి ఆడటం, ఎస్ఆర్‌హెచ్ ఓటమికి ప్రధాన కారణంగా నిలవడం ఫ్రాంచైజీతో పాటు అభిమానులను హర్ట్ చేస్తోంది. అప్పట్లో ఎస్ఆర్‌హెచ్‌కు ఆడిన స్టార్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ నిన్నటి మ్యాచ్‌లో 31 బంతుల్లో 52 పరుగులు చేశాడు. లాస్ట్ సీజన్ వరకు ఆరెంజ్ ఆర్మీలో ఉన్న పించ్ హిట్టర్ అబ్దుల్ సమద్ 8 బంతుల్లో 22 పరుగులతో చూస్తుండగానే మ్యాచ్‌ను ముగించాడు. దీంతో మనోళ్లే మన టీమ్‌ను ముంచేశారంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# తీవ్ర ఒడిదుడుకుల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు



భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ సెషన్ అయిన ఇవాళ(శుక్రవారం) నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లు నేడు నష్టాల్లో ఉండటం విశేషం. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు ఫ్లాట్‌గా మొదలైనప్పటికీ కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత ఒక్కసారిగా లేవడం, తర్వాత భారీగా పడిపోవడం, మళ్లీ కాస్త రికవరీ అవడం ఇదీ.. ఇవాళ్టి మార్కెట్లో కనిపించిన దృశ్యం. మార్కెట్ ఇవాళ అధిక ఓలటాలిటీని చూపించింది. మార్కెట్ ముగిసే సమాయానికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టంతో 77,414.92 వద్ద ముగియగా.. నిఫ్టీ 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 దగ్గర ముగిసింది. నిన్న ఒక్క యూఎస్ 30 ఇండెక్స్ తప్పించి మిగతా అమెరికా సూచీలు రెడ్ లో క్లోజ్ అవగా, ఇవాళ అమెరికా, యూరప్, ఆసిమా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగిశాయి.ఇవాళ్టి మార్కెట్లో కనిపించిన దృశ్యం. మార్కెట్ ఇవాళ అధిక ఓలటాలిటీని చూపించింది. మార్కెట్ ముగిసే సమాయానికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టంతో 77,414.92 వద్ద ముగియగా.. నిఫ్టీ 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 దగ్గర ముగిసింది. నిన్న ఒక్క యూఎస్ 30 ఇండెక్స్ తప్పించి మిగతా అమెరికా సూచీలు రెడ్ లో క్లోజ్ అవగా, ఇవాళ అమెరికా, యూరప్, ఆసిమా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగిశాయి.చమురు, గ్యాస్ మినహా, అన్ని రంగాల షేర్లు ఇవాళ కరెక్ట్ అయ్యాయి. ఐటీ, ఆటో, రియాల్టీ, ఇంకా మీడియా రంగాల షేర్లు 1 నుంచి 2 శాతం తగ్గాయి. విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, సిప్లా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ సెన్సెక్స్‌లో ప్రధాన నష్టాలను భపడ్డాయి.

# ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ పెంపు గురించి అధికారిక ప్రకటన

ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. 2025 మార్చి 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఉద్యోగుల కరువు భత్యం(%ణాా%)లో 2 శాతం పెంపుదలకు ఆమోదం లభించింది. ఈ సవరణతో, కేంద్ర ఉద్యోగుల డీఏ 53% నుంచి 55%కి పెరిగింది. ఇది 8వ వేతన సంఘం అంచనా కంటే ముందు ఉద్యోగుల జీతం పెరుగుతుంది. దీనికి ముందు చివరిసారిగా జూలై 2024లో జీతాల పెంపు జరిగింది. అప్పుడు డీఏను 50% నుంచి 53%కి పెంచారు.కొత్త డీఏ ప్రకారం జీతం ఎంత పెరుగుతుంది ఈ క్రమంలో ఉద్యోగులకు డియర్నెస్ అలవెన్స్ పెంపుపై వారి వేతనంలో మార్పులు రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వివిధ వేతనాల్లో ఎలా మార్పులు వచ్చాయో ఇక్కడ తెలుసుకుందాం. రూ.50,000 జీతం ఉన్న వారికి 53% డీఏతో రూ.26,500 కరవు భత్యం లభిస్తుంది. 55% డీఏతో రూ. 27,500కి చేరుతుంది. అంటే రూ. 1,000 పెరుగుతుంది. రూ. 70,000 వేతనం ఉన్న వారికి 53% డీఏతో రూ. 37,100 కరవు భత్యం లభించగా, 55% డీఏతో రూ. 38,500



రానుంది. ఈ మార్పుతో రూ. 1,400 పెరుగుతుంది.78 నెలల తర్వాత ఈ మార్పుగత 6.6 సంవత్సరాల నుంచి డియర్నెస్ అలవెన్స్ ప్రతి సంవత్సరం 3% లేదా 4% పెరుగుతుండేది. కానీ ఈసారి 2% మాత్రమే పెరిగింది. ఇది చాలా అరుదని చెబుతున్నారు. 2018 ప్రారంభంలో 2% పెరిగిన తరువాత, 3% లేదా 4% పెరుగుదల సాధారణంగా కొనసాగింది. ఇది ఉద్యోగుల జీతాలలో కొంత మాత్రమే పెరుగుదలను చూపిస్తుంది.బకాయిలు 2 నెలల పాటుమార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది. అలాంటప్పుడు, రెండు నెలల బకాయిలను కలిపి మార్చి నెల జీతంతో పాటు ఇస్తారు. జనవరి, ఫిబ్రవరి నెలలతో పాటు, మార్చి నెలకు సంబంధించిన కరువు భత్యాన్ని కూడా జీతంలో చేర్చి ఉద్యోగుల ఖాతాకు పంపిస్తారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

# యాంకర్ విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టు భారీ షాక్




తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బెట్టింగ్ యాప్స్ కేసు విషయంలో యాంకర్ విష్ణు ప్రియకి తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన 11 మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై పంజాగుట్ట పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విచారణకు హాజరు కావాలంటూ విష్ణుప్రియకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. దాంతో విష్ణుప్రియ ఈ నెల 20న పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరైంది. అయితే ఈ నెల 25న కూడా ఆమె మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ తనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్ లను క్వాష్ చేయాలని కోరుతూ హైకోర్టులో విష్ణుప్రియ పిటిషన్ దాఖలు చేసింది. నేడు ఆమె పిటిషన్ ను విచారించిన హైకోర్టు... ఎఫ్ఐఆర్ లను కొట్టివేసేందుకు నిరాకరించింది. విచారణలో పోలీసులకు సహకరించాలని ఆమెను ఆదేశించింది. చట్ట ప్రకారం విష్ణుప్రియను విచారించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు ఈ కేసు విషయంలో ఆమెకు కొంత ఊరట కూడా లభించందని చెప్పవచ్చు. విష్ణుప్రియను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది. అయితే విచారణలో పోలీసులకు సహకరించాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలానే ఈ కేసులో మియాపూర్, పంజాగుట్ట ప్రాంతాల్లో నమోదైన రెండు కేసులను క్లబ్ చేయాలని హైకోర్టు సూచించింది. ఇక ఈ వ్యవహారం మరింత ముదురుతున్న తరుణంలో పోలీసులు వేగవంతం చేశారు.

# మ్యాడ్ స్క్వేర్ మూవీ రివ్యూ

'మ్యాడ్ స్క్వేర్' మూవీ రిలీజ్ కు ముందు ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ కరెక్టే చెప్పారు. స్టోరీ, లాజిక్ జోలుకు పోకుండా థియేటర్ కు వచ్చే వాళ్ళకు 'మ్యాడ్ మ్యాక్' కిక్ ఇస్తుందని హామీ ఇచ్చారు. ఆ మాట నిజమే! వాటిని పక్కన పెడితే మ్యాడ్ స్క్వేర్ కిక్కిస్తుంది. రెండేళ్ళ క్రితం ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'మ్యాడ్' మంచి సక్సెస్ అందుకుంది... కంటెంట్ పెద్దగా లేకపోయినా యూత్ ను అట్రాక్ట్ చేసిందా సినిమా. ఇప్పుడు అందులో మెయిన్ లీడ్ క్యారెక్టర్స్ తోనే మ్యాడ్ స్క్వేర్ ను తెరకెక్కించి, డబుల్ ఎంటర్ టైన్ మెంట్ ను ఇచ్చే ప్రయత్నం చేశాడు డైరెక్టర్ కళ్యాణ్ శంకర్.సినిమాలో కథ ఉండదని మేకర్స్ ముందే చెప్పేశారు. అయితే...




చెప్పుకోవడానికి ఓ పాయింట్ అయితే ఉంటుంది కదా! అదేమిటో చూద్దాం... ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత డీడీ (సంగీత్ శోభన్ అశోక్ (నార్నే నితిన్ మనోజ్ (రామ్ నితిన్ ఎవరి దారులు వాళ్ళు చూసుకుంటారు. సొంత ఊళ్ళో సర్పంచ్ అయిపోవాలని తెగ ఆరాట పడుతుంటాడు డీడీ. బాగా రిచ్ అయిన అశోక్ ఏదో అలా... అలా కాలక్షేపం చేసేస్తుంటాడు. ఇక మనోజ్ అయితే... తన లవ్ బ్రేకప్ గురించి పబ్ లో అమ్మాయిలకు చెప్పి సింపతీ సంపాదిస్తూ, అక్కడే పనిచేస్తుంటాడు. ఇలాంటి టైమ్ లో గణేశ్ ఉరఫ్ లడ్డూ (విష్ణు) పెళ్ళి కుదిరిందని వీళ్ళకు తెలుస్తుంది. పిలవని పేరంటానికి వెళ్ళినట్టుగా అక్కడ ఈ త్రీ ఇడియట్స్ ప్రత్యక్షమైపోతారు. వీళ్ళ కారణంగా తన పెళ్ళి ఎక్కడ ఆగిపోతుందో అని లడ్డు భయపడతాడు. అతను అనుకున్నంత పనీ జరుగుతుంది. పెళ్లి కూతురు ఎవరితోనో లేచిపోతుంది! దాంతో డీలా పడ్డ లడ్డూను ఓదార్చడం కోసం ఈ ముగ్గురూ గోవా తీసుకెళతారు. వీళ్ళు ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే అక్కడి మ్యూజియంలో వాస్కో డి గామాకు చెందిన చైన్ మ్యూజియం నుండి మాయమౌతుంది. దాంతో ఈ రాబరీ కేసులో వీళ్ళు ఇరుక్కుంటారు. ఊహించని ఈ కేసు నుండి వాళ్ళు ఎలా బయటపడ్డారు? స్నేహితులను నమ్ముకుని గోవా వెళ్ళిన లడ్డు జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? అనేదే 'మ్యాడ్ స్క్వేర్' కథ!విశ్లేషణ:నాగవంశీ చెప్పినట్టు... ఇందులో బలమైన కథ లేదు. సీన్స్ లో లాజిక్ లేదు! కాకపోతే... మూవీ ఓపెనింగ్ నుండి ఎండింగ్ వరకూ నాన్ స్టాప్ గా నవ్వులే ఉంటాయి. డీడీ ఎంట్రీ కాస్తంత రొటీన్ గా ఉండి బోర్ కొట్టినా... మనోజ్ పబ్ సీన్ తో సినిమా గాడిలో పడింది. పెళ్లి చేసుకోబోతున్న లడ్డూ ఇంట్లోకి వీళ్ళు అడుగు పెట్టిన దగ్గర నుండి మూవీ పరిగెత్తింది. ఇంటర్వెల్ తర్వాత గోవాలోని సీన్స్ కొన్ని బోర్ కొట్టించినా... క్లయిమాక్స్ ట్విస్ట్ ఊహకందనిది కావడంతో ప్రేక్షకులు బాగానే ఎంజాయ్ చేస్తారు. ఆవారాగా తిరిగే స్నేహితులు, గోవా ట్రిప్... అక్కడో క్రైమ్ లో ఇరుక్కోవడం... ఇలాంటి కథలో బోలెడన్ని సినిమాలు వచ్చాయి.

# అప్పట్లో రజనీ.. ఇప్పుడు జూ.యన్టీఆర్




ఒకప్పుడు ఇండియన్ సినిమా అంటే హిందీ చిత్రాలనే భావించేవారు విదేశీయులు. ఆ ముద్రను చెరిపేసి నేడు వరల్డ్ వైడ్ సౌత్ మూవీస్ అదరహో అనిపిస్తున్నాయి. వాటిలోనూ తెలుగు సినిమాలదే పైచేయి కావడం విశేషం. అందులో జూనియర్ యన్టీఆర్ మూవీ 'దేవర' జపాన్ ఓ స్పెషల్ క్రేజ్ నెలకొనడం చూస్తే... ముప్పై ఏళ్ళ క్రితం రజనీకాంత్ గుర్తుకు వస్తున్నారని సినీజనం అంటున్నారు.యంగ్ టైగర్ యన్టీఆర్ నటించిన 'దేవర' గత సంవత్సరం సెప్టెంబర్ 27న విడుదలై భలేగా సందడి చేసింది. ఈ మార్చి 28న 'దేవర'ను జపాన్ దేశంలో విడుదల చేశారు. ఈ సినిమా ప్రమోషన్స్ నిమిత్తం జపాన్ వెళ్ళిన యంగ్ టైగర్ కు అక్కడ లభించిన అపూర్వ ఆదరణ ఇప్పటి దాకా ఏ ఇండియన్ స్టార్ కు దక్కలేదని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి. జపాన్ సినీఫ్యాన్స్ యంగ్ టైగర్ ను మొట్టమొదట 'ట్రిపుల్ ఆర్' చూశారు. అందులో కొమురం భీమ్ పాత్రలో యన్టీఆర్ ప్రదర్శించిన నటన జపాన్ వారిని భలేగా ఆకట్టుకుంది. దాంతో కొంతమంది యన్టీఆర్ పై అభిమానంతో తెలుగు భాషను కూడా నేర్చుకున్నామని చెప్పడం ఎంతో విశేషంగా మారింది. ఓ జపాన్ యువతి తెలుగులో మాట్లాడుతూ యన్టీఆర్ తో ఆటోగ్రాఫ్ తీసుకొనే వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దాంతో జపాన్ లో యన్టీఆర్ కు ఫ్యాన్స్ బ్రహ్మరథం పట్టారు.

యన్టీఆర్ హవా చూస్తోంటే ముప్పై ఏళ్ళ క్రితం జపాన్ లో రజనీకాంత్ 'ముత్తు'కు లభించిన ఆదరణ గుర్తుకు వస్తోందని సినీఫ్యాన్స్ అంటున్నారు. అయితే అప్పటి కన్నా ఇప్పుడు సినీ ఫ్యాన్స్ సంఖ్య పెరగడం వల్ల యంగ్ టైగర్ కే ఎక్కువ ఫాలోయింగ్ కనిపించిందని చెబుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎందరో సినీఫ్యాన్స్ కు, మేకర్స్ కు స్ఫూర్తినిచ్చిన సినిమా దిగ్గజం అకిరా కురోసావా జన్మించిన జపాన్ లో మన ఇండియన్ మూవీస్ సందడి చేయడం నిస్సందేహంగా అభినందనీయమే. 1996లో రజనీ 'ముత్తు'కు లభించిన క్రేజ్ మళ్ళీ 'త్రీ ఇడియట్స్', 'ధూమ్-3' సినిమాలతో ఆమిర్ ఖాన్ కు దొరికింది. ఆ పై రాజమౌళి 'బాహుబలి - ద కంక్లూజన్' మెరుపులు మెరిపించింది. తరువాత వచ్చిన రాజమౌళి 'ట్రిపుల్ ఆర్' సైతం జపాన్ లో బంపర్ హిట్ గా నిలచింది. అందువల్లే ఇప్పుడు 'దేవర' ప్రమోషన్స్ లో యంగ్ టైగర్ కు కనీవినీ ఎరుగని రీతిలో ఆదరణ లభించిందని చెప్పవచ్చు.

'త్రీ ఇడియట్స్ ' సమయంలో ఆమిర్ ఖాన్ కు, 'బాహుబలి' టైమ్ లో రాజమౌళికి లభించిన ఆదరణ చూసి ఇండియన్స్ ఛాతీ విరుచుకున్నారు. ఇప్పుడు యన్టీఆర్ వంటి 'మేన్ ఆఫ్ మాసెస్' అంతకన్నా మిన్నగా జపనీయులకు దగ్గర కావడం తప్పకుండా ప్రతి భారతీయ సినీ అభిమాని పులకించి పోయే అంశమే! జపాన్ లో టాప్ గ్రాసర్ గా నిలచిన ఇండియన్ మూవీ 'ట్రిపుల్ ఆర్' (%===%).ఈ చిత్రం అక్కడ 2.42 బిలియన్ ఎన్స్ సంపాదించింది. అంటే మన కరెన్సీలో 137 కోట్ల రూపాయలన్న మాట! చిత్రమేంటంటే రజనీ 'ముత్తు' (%వీబ్ష్టబ%) ఇప్పటికీ రెండో స్థానంలో ఉంది. ఆ సినిమా 405 మిలియన్ల ఎన్స్ పోగేసింది. మన లెక్కలో దాదాపు 23 కోట్ల రూపాయలు. మూడో స్థానంలో 'బాహుబలి - ద కంక్లూజన్', నాలుగో స్థానంలో 'త్రీ ఇడియట్స్', ఐదో స్థానంలో 'ఇంగ్లిష్ వింగ్లిష్' నిలిచాయి. 'ద లంచ్ బాక్స్' ఆరో స్థానం సంపాదించగా, ఏడులో 'సాహో' ఉంది.

'మగధీర' ఎనిమిదో స్థానం సంపాదించగా, 'రోబో' తొమ్మిదిలోనూ, ఆ తరువాత 'ధూమ్-3' ఉన్నాయి. వీటిలో డైరెక్టర్ రాజమౌళి చిత్రాలు మూడు ఉండగా, హీరోల్లో రజనీకాంత్, ఆమిర్ ఖాన్, ప్రభాస్ సోలోగా రెండేసి సినిమాలు కలిగి ఉన్నారు. 'ట్రిపుల్ ఆర్'ను కలుపుకుంటే రామ్ చరణ్ కు కూడా రెండు పిక్చర్స్ ఉన్నట్టే! ఒకవేళ 'దేవర' కూడా ఈ టాప్ దక్కించుకున్నట్టవుతుంది.

# రాబిన్ హుడ్ రివ్యూ

నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'రాబిన్‌హుడ్'. "ఛలో, భీష్మ" చిత్రాలతో దర్శకుడిగా నిరూపించుకున్న వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన చిత్రమిది. 'భీష్మ' తర్వాత నితిన్‌తో వెంకీ చేసిన చిత్రంతో కావడం, శ్రీలీల మరోసారి నితిన్‌తో జతకట్టడంతో సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న నితిన్ కూడా ఈ సినిమాపై హోప్ పెంచుకున్నాడు. ప్రచారం బాగా చేశారు. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌తో గెస్ట్ క్యారెక్టర్ చేయించారు. అదిదా సర్‌ప్రైజు పాటతో హాట్‌బ్యూటీ కేతిక శర్మ యూట్యూబ్‌ని షేక్ చేసింది. వీటన్నింటితో సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. మరి ఈ చిత్రం ఎలా ఉంది. నితిన్‌తో రెండో సినిమా చేసిన వెంకీ కుడుముల హిట్ కొట్టాడా.. ఈసారి శ్రీలీలది నాది, బెస్ట్ పెయిర్ అని నితిన్ చెప్పిన మాటలు నిజమయ్యాయ్యా? ఇవన్నీ తెలియాలంటే రివ్యూలోకి వెళ్లాల్సిందే.రామ్ (నితిన్) ఓ అనాథ. ఆశ్రమంలో పెరుగుతుంటాడు. ఆ ఆశ్రమానికి ఆదాయ వనరులు లేకపోవంతో తనవంతు సాయం చేయాలనుకుంటాడు. అలా మంచి చేయడం కోసం రాబిన్ హుడ్‌గా మారతాడు. ధనికుల్ని దోచుకుని కష్టాల్లో ఉన్నవారికి, లేని వారికి సాయం చేస్తుంటాడు. తాను చేసే పనులపై పోలీసుల నిఘా పెరగడంతో రిస్క్ చేయడం వేస్ట్ అని భావించి ఆ పనికి దూరమవుతాడు. తదుపరి జాన్ సున్నిపెంట అలియాస్ జాన్



(రాజేంద్రప్రసాద్) కు చెందిన ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ ఏజెన్సీలో పనికి చేరతాడు. అదే సమయంలో ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీల)కు సెక్యురిటీగా వెళ్తాడు రామ్. ఆమెను ఓ ముఠా ఫాలో అవుతుంది. అసలు నీరా ఎవరు? ఆమె ఇండియాలోని ఓ గ్రామానికి ఎందుకు వచ్చింది? తనకు ఎదురైన సమస్యలేంటి? సామి (దేవదత్తా నాగే)కు ఆమెకు లింక్ ఏంటి? నీరాకు రామ్ ఎలా సహకరించాడు? రాబిన్‌హుడ్ కోసం వెతుకుతున్న విక్టర్ (షైన్ టామ్ చాకో)కు దొరికాడా లేదా అన్నది కథ.రాబిన్ హుడ్ కథల గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఉన్నవాళ్ల దగ్గర దోచుకుని లేని వాళ్లకు పెట్టడం, సాయం అందించడం రాబిన్ హుడ్‌లో ఉన్న గుణం, వెంకీ కుడుముల కూడా ఏమాత్రం కొత్తదనం లేకుండా అదే కథతో ఈ సినిమాను వండారు. రవితేజ నటించిన 'కిక్' ఇలాంటి కథతోనే తెరకెక్కి బ్లాక్‌బస్టర్ హిట్ అయింది. అయితే లవర్‌బాయ్, యాక్షన్ సినిమాలతో అలరించే నితిన్‌కు ఇది కొత్త కథ. రాబిన్‌హుడ్‌గా నితిన్ తెరా ఫైకి రావడం, దోచుకోవడం సాయం చేయడం, పోలీసులకు దొరికిపోయాడు అనుకునే సమయంలో చాకచక్యంతో తప్పించుకోవడంతో ఫస్టాఫ్ బాగానే సాగుతుంది. దొంగగా ముందుకు సాగితే ఇబ్బందులు తప్పవని గ్రహించి సెక్యూరిటీగా మారడం , డబ్బున్న హీరోయిన్ పక్కన చేరడం, ఆ కథను ఓ విలేజ్‌కి లింక్ చేయడం వరకూ అంతా బాగానే ఉంది. ఆయా సన్నివేశాలు ఆసక్తికరంగా సాగాయి.

# ఆసక్తికరంగా కర్మణ్యే వాధికారస్తే టీజర్




వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కర్మణ్యే వాధికారస్తే' ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగా భావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ సినిమా కథాంశం. అమర్ దీప్ చల్లపల్లి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. డి.ఎస్.ఎస్. దుర్గా ప్రసాద్ దీనిని నిర్మించారు. శత్రు బ్రహ్మాజీ 'మాస్టర్' మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో పోషించిన ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలను పృథ్వీ, శివాజీ రాజా, శ్రీసుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు చేశారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు.విశాఖపట్నం, హైదరాబాద్ లలో చిత్రీకరణ జరుపుకున్న 'కర్మణ్యే వాధికారస్తే' చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారధి స్టూడియోస్ లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి విడుదలైన టీజర్ ఉత్కంఠభరితంగా నిలిచి సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. శివకుమార్ పెళ్ళూరు కథ, సంభాషణలు సమకూర్చిన ఈ సినిమాకు గ్యానీ సంగీతం అందించారు.

# ఉగాది రోజున ఆదిత్య 369 రీ-రిలీజ్ ఫంక్షన్



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' 4 కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణతో సహా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్ లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "నందమూరి బాలకృష్ణ గారు రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన 'ఆదిత్య 369' చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాం.

# అభిమన్యు సింగ్ పాత్రపై హిందువుల ఆగ్రహం




అభిమన్యు సింగ్ తెలుగులో చాలానే చిత్రాల్లో నటించాడు. అయితే మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది మాత్రం పవన్ కళ్యాణ్ నటించిన 'గబ్బర్ సింగ్' తోనే! పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన 'నేను నా రాక్షసి' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన అభిమాన్యు సింగ్... ఆ తర్వాత రామ్ గోపాల్ వర్మ 'రక్త చరిత్ర'లోనూ కీలక పాత్ర పోషించాడు. అప్పటి నుండి అడపా దడపా తెలుగు సినిమాల్లో నటిస్తూనే ఉన్నాడు. ఇక గత యేడాది వచ్చిన ఎన్టీఆర్ 'దేవర' కూడా అతనిలోని నటుడిని మరోసారి ఆవిష్కరించింది. ఇక తాజాగా మార్చి 27న విడుదలైన పాన్ ఇండియా మూవీ 'ఎల్ 2: ఎంపురాన్' మరోసారి జాతీయ స్థాయిలో అభిమన్యు సింగ్ గురించి జనాలు మాట్లాడుకునేలా చేసింది. మోహన్ లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ తెరకెక్కించిన 'ఎంపురాన్' మూవీలో అభిమన్యు సింగ్ మెయిన్ విలన్ గా నటించారు. ఇదే అతనికి తొలి మలయాళ చిత్రం. గుజరాత్ లో జరిగిన అల్లర్లలో ముస్లిమ్స్ మానప్రాణాలు తీసే బలరాజ్ పటేల్ అనే కరుడుగట్టిన హిందుత్వ వాదిగా అభిమన్యుసింగ్ నటించాడు. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టుగా అప్పటి ఆ మతోన్మాది ఎలా జాతీయ రాజకీయాల్లో ఆ తర్వాత కీలకనేత బజరంగీగా మారాడు అనేది 'ఎంపురాన్' చిత్రంలో చూపించారు. 'ఎంపురాన్' మూవీ విడుదలైనప్పటి నుండి జాతీయ వాదులు ఈ చిత్రంలోని పలు సన్నివేశాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు పృథ్వీరాజ్ హిందువులపై తనకున్న ద్వేషాన్ని అభిమన్యు సింగ్ పాత్ర ద్వారా వెల్లడించాడని విమర్శిస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861